నవతెలంగాణ

ఆదిలాబాద్

గురువారం | ఆగస్టు 08, 2024 | www.navatelangana.com

1

తపాల బీమాతో కుటుంబాలకు ధీమా

లోకేశ్వరం : గ్రామీణ తపాల బీమాతో కుటుంబాలకు ధీమా ఏర్పడుతుందని సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని రాజుర గ్రామంలో నిర్వహించిన తపాల మేళాలో ఖాతాదారులకు పలు రకాల ప్రమాద బీమాలపై అవగాహన కల్పించారు. అతితక్కువ ప్రీమియంతో తపాల శాఖలో కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి, యువకుల కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొన్నారు. అర్హులు వెంటనే బీమా చేయించుకోవాలని రాజుర బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ దాసరి ప్రవీణ్, మెయిల్ వర్కర్ నరేష్ కుమార్, ఐపిపిబి మేనేజర్ మంగ కళ్యాణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం

బజార్‌హత్నూర్ : పిప్పిరి గ్రామానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ లకు జిల్లా ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, వెడమ బొజ్జు, పాయల్ శంకర్, కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలాం, ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ కుష్బు గుప్తా, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు, విశ్వప్రసాద్‌రావు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా వారు డిప్యూటీ సీఎంను సత్కరించారు. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసులు గౌరవ వందనం చేశారు. స్వాగతం పలికిన వారిలో ఆదిలాబాద్, బోథ్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జీలు కంది శ్రీనివాస్‌రెడ్డి, ఆడే గజేందర్ ఉన్నారు.



ఆదిలాబాద్ సుందరం..అభివృద్ధికి అందలం..!

- సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయింపు
- ఆదిలాబాద్ జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం
- గిరి సంక్షేమమే లక్ష్యంగా ఐటీడీఏను పరిపుష్టం చేస్తాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- పాదయాత్రలో విన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని భరోసా

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, బజార్‌హత్నూర్

ఆదిలాబాద్ జిల్లాలో అనేక జలవనరులు ఉన్నాయి. అపారమైన అటవీ సంపదతో వివిధ రకాల జంతువులు ఉన్నాయి. రమణీయమైన పుష్పాలతో అందమైన ఈ జిల్లాను వెనుకబడిన జిల్లా అని చెప్పుకుంటుంటే బాధగా అనిపిస్తోంది. ఇక్కడి ప్రజలు గుండెనిండా ప్రేమను పంచే మానవతావాదులు. ఈ సందర్భంగా అందరికీ మాటిస్తున్నా ఆదిలాబాద్ జిల్లాను గుండెల్లో పెట్టుకుంటాం. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషిచేస్తానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 32రోజుల పాటు జిల్లాలో పాదయాత్ర చేపట్టాను. జిల్లా ప్రజలు నాకు శక్తిని అందించి నడిపించారని గుర్తుచేశారు. పాదయాత్ర సందర్భంగా తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. బుధవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్పిరిలో రూ.20.50కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాదయాత్ర ప్రారంభించిన పిప్పిరిలో ఎస్టీఎస్‌డిఎఫ్ రూ.15 కోట్లతో తొమ్మిది రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.2 కోట్లతో వాంకిడి సబ్ స్టేషన్ పనులను ప్రారంభించారు. రూ.3.5 కోట్లతో గ్రామంలో అభివద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. సభ తరువాత ఎస్సీ కార్పొరేషన్, ట్రైకార్, ఐటీడీఏల ద్వారా మంజూరైన బ్యాంకు లీంకేజీ చెక్కులను మహిళలకు పంపిణీ చేశారు.

సాగునీటి ప్రాజెక్టులకు రూ.400కోట్లు

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పాదయాత్ర చేసిన సందర్భంలో ఇక్కడి రైతులు చిక్మాన్, కుప్టీ, త్రివేణి సంగమం, పులిమడుగు, ఆడ వద్ద ఉన్న కొమరం భీమ్ ప్రాజెక్టు కెనాల్స్, సుద్దన్న వాగు, గొల్ల వాగు, గడ్డన్న వాగు తదితర మీడియం మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు అందించాలని కోరినట్లు భట్టి తెలిపారు.వీటిని పూర్తి చేయడానికి బడ్జెట్‌లో రూ.400 కోట్లకు పైగా నిధులను కేటాయించినట్లు వెల్లడించారు.తుమ్మిడి హెట్టి వద్ద మొదలుపెట్టిన ప్రాజెక్టును గత ప్రభుత్వం నిలిపివేసిందని ఆనాడు పాదయాత్రలో మాట ఇచ్చిన ప్రకారంగా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పుణ ప్రారంభించి నాలుగైదు నెలల్లో పనులు మొదలుపెడుతామని భరోసానిచ్చారు. సదర్మాట్, చనక-కోర్ట బ్యారేజీలను సైతం పూర్తిచేసి నీళ్లిస్తామని తెలిపారు. పిప్పిరి లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.45కోట్లతో పాటు అంబేడ్కర్ భవన నిర్మాణానికి నిధులు ఇస్తామని చెప్పారు. బుగ్గారం, తేజాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.




ఐటీడీఏ పరిపుష్టం..!

గత ప్రభుత్వం ఐటీడీఏను పూర్తిగా నిర్వీర్యం చేసిందని గుర్తుచేశారు. ప్రజా ప్రభుత్వం ఈ బడ్జెట్లో గిరిజన సంక్షేమం కోసం 17,000 కోట్లు, ఎస్సీ డెవలప్మెంట్ కోసం రూ.33 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని వివరించారు. మంచిర్యాల పట్టణానికి రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం ఈ బడ్జెట్లో రూ.100 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూమిపై కోల్పోయిన హక్కులను తిరిగి గిరిజనులకు అందిస్తామని, పంట పండించేందుకు అవసరమైన రుణాలు అందిస్తామన్నారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించి వారితో ముచ్చటించి వారు నిర్వహిస్తున్న వ్యాపార నిర్వహణ గురించి తెలుసుకున్నారు. ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్ట్ ఎక్సిబిషన్ సందర్శించి విద్యార్థులు తయారు చేసిన ఆవిష్కరణలు తిలకించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రూపొందించిన గర్ల్ సేఫ్టీ డివైసి, ఆటోమేటిక్ కార్ రిజర్వ్ పార్కింగ్, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ డివైస్ హౌస్, రైన్ వాటర్ హార్వెస్టింగ్, గ్యాస్ అగ్ని ప్రమాదాల నివారణ, ఏసీ బస్ ఫైర్ అలర్ట్, సంప్రదాయ విద్యుత్తు తయారీ విధానం గురించి విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలను చూశారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం, చిత్రంలో ఎమ్మెల్యేలు, సీఎండీ, కలెక్టర్ తదితరులు



మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సాయం చెక్కు అందజేస్తున్న డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే అనిల్ జాదవ్

పలు సమస్యలు పరిష్కరించాలి : అనిల్‌జాదవ్, ఎమ్మెల్యే, బోథ్



డిప్యూటీ సీఎం పాదయాత్ర మొదలుపెట్టిన పిప్పిరి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషంగా ఉంది. కుప్టిపై నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు నిర్మిస్తే ఐదు మండలాలు సస్యశ్యామలమవుతాయి. రూ.46కోట్లు ఇస్తే 19చెరువుల ద్వారా 12వేల ఎకరాలకు నీరు ఇవ్వచ్చు. దహెగాం గ్రామస్తులకు పునరావాసం కల్పించడంతో పాటు మోర్కండి-బరంపూర్, సిరిచెల్మ-పెంబీ మధ్య రోడ్లకు అటవీ అనుమతులు ఇవ్వాలి. 29గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి.

ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి : కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, ఎమ్మెల్యే, మంచిర్యాల



మత్తడివాగు ప్రాజెక్టుకు కెనాల్‌లు నిర్మించడంతో పాటు కుప్టి ప్రాజెక్టు పూర్తిచేసి లిఫ్ట్‌లు పెట్టాలి. కుమురంభీం ప్రాజెక్టు కుడి కాల్వ నిర్మాణం చేపట్టాలి. వట్టివాగుకు ప్రభుత్వం రూ.25కోట్లు, సింగరేణి రూ.15కోట్లు ఇస్తే ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది. మంచిర్యాలలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించాలి.

అభివృద్ధిపై దృష్టిసారించడం సంతోషం : వెడ్మ బొజ్జు, ఎమ్మెల్యే, ఖానాపూర్



ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఇద్దరూ ఉమ్మడి జిల్లా అభివృద్ధిపై దృష్టిసారించడం సంతోషంగా ఉంది. వాయిపేట్- అల్లంపల్లి గ్రామాలకు రోడ్డు కోసం అటవీ అనుమతులు ఇప్పించాలి. ఉట్నూర్ ఎక్స్‌రోడ్ నుంచి ఆసిఫాబాద్ వరకు, గుడిహత్నూర్ నుంచి మంచిర్యాల వరకు నాలుగు వరుసల రహదారి నిర్మిస్తే బాగుంటుంది. పోడు భూములకు పట్టాలు అందించాలి. పలు ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం చాలా సంతోషంగా ఉంది.

ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నాం : రాజర్షిషా, జిల్లా కలెక్టర్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అధికార యంత్రాంగం అమలు చేస్తోంది. వీటి సమస్యల పరిష్కారం కోసం ప్రజాసేవ కేంద్రాలు ఏర్పాటుచేశాం. ఇప్పటికే రెండు విడతల్లో 36,385మంది రైతులకు రూ.322కోట్లు రుణమాఫీ జరిగింది. పంట రుణాలు కూడా అందిస్తున్నాం. ప్రభుత్వం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

పేద విద్యార్థులకు ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-తాంసి

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు యాద శంకర ఫౌండేషన్ చేయూత అందిస్తుందని టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సాయిరి శ్రీకాంత్ అన్నారు. బుధవారం పొన్నారి, వడ్డాడి, బండల్‌నాగాపూర్, కప్పర్ల, గోట్కూరి, ఈదుల్లాసావర్గాం గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల పేద విద్యార్థులకు బ్యాగులు, స్టీల్ నీళ్ల సీసాలు అందజేసి ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ సంస్థ చైర్మన్ బాబు తల్లిదండ్రుల స్మారకార్థం పేద విద్యార్థులకు ప్రతి రోజు అవసరమయ్యే వస్తువులు అందజేసినట్లు తెలిపారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తుల తరపున ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖరఘు, మాజీ సర్పంచ్ అండె అశోక్, సంస్థ చైర్మన్ సంగిశెట్టి బాబు, ప్రతినిధులు జీవన్‌కుమార్, సమీర్, ప్రధానోపాధ్యాయురాలు శిల్ప, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-ఇచ్చోడ

మండలంలోని దుబార్‌పేట్ గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ శ్రీధర్ ఉచితంగా పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గూడాలలో, జీవితాలలో వెలుగు నిండాలంటే ఆదివాసీ 9తెగలు విద్య వైపు మొగ్గు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తినప్పటికీ ఆదివాసీ గూడేలు ఇంకా అభివృద్ధిలోకి రాకపోవడం దురదృష్టకరమని తెలిపారు. ఆదివాసుల జీవితాలలో వెలుగు నిండాలంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ఆదివాసులంతా విద్యావంతులుగా ఎదిగి సాంస్కృతిక, క్రీడా రంగాల్లోనూ రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్, ప్రముఖ ఆదివాసీ కళాకారుడు కాత్లె శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి విక్రం, కోశాధికారి పవన్ కుమార్, సకల కళ కార్యదర్శి ఆనంద్, ఉపాధ్యాయులు కోసేరావు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన ముళ్ల పొదలు తొలగింపు



నవతెలంగాణ-లోకేశ్వరం

కిష్టాపూర్ నుంచి మన్మథ్ ఎక్స్ రోడ్డు , కాండ్లి నుంచి పుస్పూర్, కాండ్లి నుంచి గొడిసెర వెళ్లే రోడ్ల పక్కన ఉన్న పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను బుధవారం ఎస్ఐ సక్రియా నాయక్ సొంత డబ్బులతో తొలగింపజేశారు. ట్రాక్టర్, జేసీబీ ఏర్పాటు చేయించి తొలగించారు. వర్షాలకు పొదలు ఏపుగా పెరగడంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. దీంతో ఎస్ఐని, పోలీసు సిబ్బందిని వివిధ గ్రామాల ప్రజలు అభినందించారు.

కుమారుడి ఆత్మహత్య తట్టుకోలేక తండ్రి మృతి

నవతెలంగాణ-ఖానాపూర్



బంగారం వ్యాపారి బెజ్జారపు గంగాధర్ ఆత్మహత్యను తట్టుకోలేక తండ్రి బెజ్జారపు చిన్నయ్య(73) మృతి చెందాడు. వారం రోజులుగా కుమారుడి మృతిని జీర్ణించుకోలేక మథనపడుతూ ఉన్నాడని స్థానికులు తెలిపారు. బుధవారం బాత్రూం కోసం వెళ్లి అక్కడే కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు చూసేసరికి మృతి చెంది ఉన్నాడు. వారం వ్యవధిలోనే తండ్రీకొడుకులు మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. ఆర్థిక ఇబ్బందులతో ఒక్కగానొక్క కుమారుడు ఆత్మహత్య చేసుకోగా తండ్రి మథనపడుతూ మృత్యు ఒడిలోకి చేరుకోవడంతో చుట్టుపక్కల వారంతా కన్నీరు పెట్టుకున్నారు.

రోడ్డుకు మరమ్మతులు



నవతెలంగాణ-ఉట్నూర్

దంతన్‌పల్లి, బీర్సాయిపేట గ్రామాల సమీపంలో వంతెన వద్ద రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను బుధవారం ఎస్ఐ మనోహర్ ఆధ్వర్యంలో పూడ్చేశారు. వాహనదారులు ప్రమాదానికి గురి కాకుండా మరమ్మతులు చేశామని ఎస్ఐ తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది దాదేరావు, మునీర్ ఉన్నారు.

ప్రయివేటు, ప్రభుత్వ సంస్థ విత్తనాల తేడాను వివరించాలి

- సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి

నవతెలంగాణ-సారంగాపూర్

ప్రయివేటు, ప్రభుత్వ రంగ సంస్థ తయారు చేసే విత్తనాలకు మధ్య తేడాను అధికారులు రైతుకు వివరించాలని సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ అన్వేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చించోలి(బి) పంచాయతీ పరిధిలోని విత్తన కేంద్రం వద్ద రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పరిస్థితుల కనుగుణంగా సంస్థ తయారు చేసే విత్తనాల సేల్స్ పెరిగేలా అధికారులు చూడాలన్నారు. రైతుల వద్దకు అధికారులు నేరుగా వెళ్లి సంస్థ తయారు చేస్తున్న విత్తనాల గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. సంస్థ తయారు చేస్తున్న విత్తనాలను నాణ్యత గురించి అన్నదాతలకు వివరించాలన్నారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ రైతుల మేలు కోసం పనిచేస్తుందని, రైతుల మేలు కోసమే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. రైతులు సైంటిస్టులు లాంటివారని, వారి సూచనలు సంస్థ అభివృద్ధి కోసం తీసుకుంటామని తెలిపారు. రైతుల బకాయిలను తొందర్లో చెల్లిస్తామని, భవిష్యత్తులో బకాయిలు ఉండకుండా చూస్తామని తెలిపారు. రైతులు కార్పొరేషన్ తయారు చేస్తున్న విత్తనాలను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రైతులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అట్లా పోతారెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ ప్రొడక్షన్ మేనేజర్ సంధ్యారాణి, ఇంజనీరింగ్ విభాగం మేనేజర్ నరసింహారెడ్డి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ టి.వినయ్, మార్కెటింగ్ మేనేజర్ ఆదినారాయణరెడ్డి, సంస్థ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆర్‌ఎం అతుల్ కుమార్, రైతులు పాల్గొన్నారు.



సీడీపీఓపై కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-ఖానాపూర్

సీడీపీఓ పై కేసు నమోదు చేసి వెంటనే పోలీసు విచారణ చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్‌కుమార్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంభు డిమాండ్ చేశారు. బుధవారం ప్రజాసంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీడీపీఓ అంగన్వాడీ టీచర్ల దగ్గర డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడిందని ఫిర్యాదు చేసిన ప్రతి మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. నిరూపించడానికి కూడా సిద్ధమేనని తెలిపారు. విచారణ సందర్భంగా ఇన్‌చార్జి డీడబ్ల్యుఓ నాగమణికి అన్ని విషయాలు తెలియజేశామని తెలిపారు. సీడీపీఓ తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి అంగన్వాడీ టీచర్లను రోడ్డు మీదకు తీసుకొచ్చిందన్నారు. ప్రజా సంఘాల నాయకులు తనను డబ్బులు అడిగారని సీడీడీఓ ఆరోపణ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఏడాది క్రితం తాము విరాళం అడిగామని, అందుకు ఆమె విరాళం ఇచ్చారని అన్నారు. ప్రజా సంఘాల నాయకులు ఉద్యమాల అవసరాల కోసం ప్రజల దగ్గర విరాళాలు సేకరిస్తారని, సేకరించిన ప్రతి పైసకు జవాబుదారీగా ఉంటామని పేర్కొన్నారు. సీడీపీఓ తప్పును కప్పిపుచ్చుకోవడానికి యత్నిస్తూనే పెంబి మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్‌పై నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అంగన్వాడీ టీచర్‌కు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీడీపీఓపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయం ముందు రెండు రోజులుగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, చర్యలు తీసుకునే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-భైంసా

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వానల్‌పాడ్ గ్రామంలో కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ ఫైజాన్‌అహ్మద్, ఏఎస్పీ అవినాశ్‌కుమార్‌తో కలిసి గ్రామపంచాయతీ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును ప్రారంభించారు. అక్కడి నుంచి పక్కనే ఉన్న ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించి మందుల గురించి ఆరా తీశారు. ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి అంగన్వాడి కేంద్రంలో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్నారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణులకు పోషకాహార లోపం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు పెంచేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. చెత్తాచెదారాన్ని రోడ్లపై వేయకుండా స్వచ్ఛతను పాటించాలన్నారు. గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచుకున్నప్పుడే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చున్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం అంశంపై నిర్వహించిన పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీపీఓ శ్రీనివాస్, డీఈవో రవీందర్‌రెడ్డి, తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, డీఎల్‌పీఓ సుదర్శన్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, ఎంపీవో మోజం హుస్సేన్, ఎంఈఓ సుభాష్, నాయకులు ముత్యంరెడ్డి, ఈశ్వర్, గణేశ్, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

భార్యాభర్తల గొడవలో భర్త ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండల కేంద్రంలో భార్యాభర్తలకు జరిగిన గొడవలో భర్త బాలాజీ(25) తాగిన మైకంలో ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించడంతో పైలట్ ఆత్రం అశోక్, ఈఎంటి రాజేష్ హుటాహుటిన చేరుకుని బాలాజీని రిమ్స్‌కు తరలించారు.

నిరుపేద ఆడపిల్ల పెండ్లికి చేయూత

నవతెలంగాణ-ఉట్నూరు



మున్నూరు కాపు డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం లక్కారం గ్రామానికి చెందిన సీపతి భవానికి తల్లిదండ్రులు లేకపోవడంతో తన వివాహానికి ఆర్థిక సాయం చేశారు. బుధవారం యువతీ ఇంటికి వెళ్లి నగదును అందించారు. డివిజన్ మున్నూరు కాపు కుల పెద్దలు గంట రాజన్న, సదాని శివన్న, డివిజన్ అధ్యక్షులు బొడ్డు కిరణ్, కందుకూరి జీవన్, గొర్రెల నాగన్న, సిపతి తిరుపతి, చెంచాల రమణ ,గంట విజయ్, పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-ముధోల్

ముధోల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల తహసీల్దార్‌గా శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టారు. బుధవారం తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్చం అందించి సత్కరించారు. మండలంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని కోరారు.



కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు గైని సాయి మోహన్, సభ్యులు, నాయకులు తారాసింగ్, రాజన్న, దేవేందర్, నారాయణ రెడ్డి, నర్సయ్య, సతీష్, సాయన్న పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఈనెల తొమ్మిదవ తేదిన నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎంపీపీ జైవంత్ రావు, జిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్క బాపురావు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 8 గంటల వరకు ఆదివాసీగూడలో జెండాలు ఆవిష్కరించినంతరం ఉట్నూర్‌లోని కుమురం భీం ప్రాంగణంలో జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభకు హాజరు కావాలన్నారు. రాయి సెంటర్ సార్ మెడీలు, పటేళ్లు, దేవరీలు అధిక సంఖ్యలో వచ్చి జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో మరప బాజీరావ్, హనుమంతరావు, ఆత్రం తిరుపతి, కొమురం వినాయక్ ఉన్నారు.

రికార్డులు సక్రమంగా ఉండాలి



నవతెలంగాణ-నార్నూర్

ఆస్పత్రిలో గర్భిణీ బాలింతల వ్యాక్సినేషన్‌కి సంబంధించిన అన్నిరకాల రికార్డులు సక్రమంగా ఉండాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీతో పాటు తాడిహత్నూర్ గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రాని సందర్శించారు. ఆస్పత్రిలో ముందుగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది లీవ్‌లో ఉన్నారని ఆరాతీశారు. అనంతరం వ్యాక్సిన్ రూం, రిజిస్టర్, స్టాక్, ఎంసీపీ కార్డ్ రికార్డు, డ్యూలిస్ట్, ఏఈఐఎఫ్ కిట్, హబ్ కట్టర్, వీసీవీఎం తదితర దికార్డులను తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న సమస్యలను డాక్టర్ రాంబాబును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సిబ్బంది సచిన్, వీసీవీఎం సాయి ప్రీతి, హెచ్‌ఈఓ తులసిదాస్,హెల్త్ సూపర్‌వైజర్లు చౌహాన్ చరణ్ దాస్, సత్తవ్వ, సిబ్బంది విలాస్, కైలాష్, సింధు, అనిత ఉన్నారు.

స్వచ్ఛదనం, పరిశుభ్రతతో రోగాలు దూరం



నవ తెలంగాణ-ఇంద్రవెల్లి

పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛదనంతోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని డీపీఓ ఆర్.శ్రీలత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని భీంనగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల-1లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడో రోజు నిర్వహించిన పారిశుధ్య పనులు, ఇంకుడు గుంతలు, నీటి నిల్వ లేకుండా చేయడం వంటి కార్యక్రమాల్ని పరిశీలించారు. సామూహిక ప్రదేశాలలో ఇంకుడు గుంతలు గుర్తించడం, ఉపయోగించుటకు అవగాహన కల్పించాలని, నీటి నిల్వ ప్రదేశాలు, చిన్నపాటి గుంతలు, మురుగు కాలువలు, నీటి నిల్వను పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు.కార్యక్రమంలో ఎంపీడీఓ బాస్కర్, పంచాయతీ ఈఓ సంజీవ్ రావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపేంద్ర ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-నార్నూర్



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉపేంద్ర ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉపేందర్, వాణి రోగులకు పరీక్షించి ఉచిత మందులు పంపిణీ చేశారు. గిరిజన గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని వైద్యులు పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. వారి వెంట పీహెచ్‌సీ వైద్యుడు రాంబాబు, వైద్య సిబ్బంది ఉన్నారు.

ఎంపీ అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో బుధవారం జగదంబాదేవి ఆలయంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటానికి లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. లంబాడీల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన పార్లమెంట్ ఆవరణలో నిర్మించాలని ఎంపీ పార్లమెంట్‌లో ప్రస్తావించడం, సేవాలాల్ మహారాజ్ చరిత్రను వివరించడం అభినందనీయమని నాయకులు అన్నారు. కార్యక్రమంలో జేఏసీ సలహాదారులు పవార్ దేవిదాస్, రాథోడ్ గణేష్, బానోత్ జగన్, రవీందర్, శేషెరావు, విజయ్, బంజారా యువసేన మండల నాయకులు జాదవ్ దత్త, శ్రీనివాస్, అజయ్, యశ్వంత్ రావు పాల్గొన్నారు.

న్యాయవాద రక్షణ చట్టం తీసుకురావాలి

- బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాద రక్షణ చట్టం తీసుకురావాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేష్ డిమాండ్ చేశారు. జనగామలో పోలీసులు న్యాయవాదులు అమృత రావ్, కవితలపై దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో గల బార్ అసోసియేషన్ ఎదుట నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. రక్షణ చట్టాన్ని తీసుకురావాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్రాల నగేష్ మాట్లాడుతూ కేసు విషయంలో జనగామ పోలీసు స్టేషన్‌కు వెళ్లిన న్యాయవాదులపై అక్కడి పోలీసులు దురుసుగా వ్యవహరించి దాడి చేశారన్నారు. రక్షకభటులే భక్షకులుగా న్యాయాన్ని కాపాడే లాయర్లపై దాడులకు పాల్పడడం సరికాదన్నారు. పోలీసులు వైఖరి మార్చుకోకపోతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అదే విధంగా న్యాయవాదులకు రక్షణ కల్పించేల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎంబడి సంతోష్, క్రీడాల కార్యదర్శి ముజహింద్, చందు సింగ్, డీఎస్పీ శర్మ, శ్రీనివాస్ రెడ్డి, నిఖిలేష్ తొగరి, ఎండీ గౌస్, రవీందర్, మల్లికర్జున్ పాల్గొన్నారు

ఖానాపూర్ : సిరిసిల్ల, జనగామ కోర్టులలో ప్రాక్టిస్ చేస్తున్న న్యాయవాదులపై అక్కడి పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా బుధవారం ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఒక్కరోజు విధులను బహిష్కరించి నిరసనను తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు నేరెళ్ళ సత్యనారాయణ, మట్టేరి రాజశేఖర్, బాశెట్టి శివకుమార్, వెంకట మహేంద్ర, ఆసిఫ్, పరమేశ్వర్, కమలాకర్, ఖజా ఉన్నారు.



ఆదిలాబాద్‌టౌన్



ఖానాపూర్

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

నవతెలంగాణ-భైంసా

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని వైద్యురాలు ఫిర్దోస్ జబీన్ అన్నారు. బుధవారం భైంసా పట్టణంలో బైల్ బజార్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాపించాలన్నారు. ఈ సందర్భంగా పోషక ఆహారంపై ఏర్పాటుచేసిన కార్యక్రమం ఆకట్టుకుంది. బైల్ బజార్, కుంట ఏరియా వన్ టూ, ఖాజీ గల్లి, మమ్మదీయ నగర్, బరిమామ్ మార్కెట్ ఏరియా టీచర్ల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అర్చన, నిఖా, అనిషా, లైఖ నసీమ్, ఫర్వానా, టి.అర్చన, తల్లులు పాల్గొన్నారు.



భైంసా

ఖానాపూర్ : తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం అన్నారు. బుధవారం పట్టణంలోని 6వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్ నాయక్, నాయకులు అమనుల్లా ఖాన్, పరిమి సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, వార్డు స్పెషల్ ఆఫీసర్ రమాదేవి పాల్గొన్నారు.

నార్నూర్ : బిడ్డకు తల్లిపాలే అమృతమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమా అన్నారు. బుధవారం గాదిగూడ మండలంలోని కోలామ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుమిత్ర, కార్యదర్శి విజయ్ ఉన్నారు.



ఖానాపూర్



నార్నూర్

ఖానాపూర్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-కడెం

ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ ఆర్టీసీ బస్సు డిపో నుండి కడెం, ఖానాపూర్ వరకు బస్సు సౌకర్యం తక్షణమే ప్రారంభించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెంబి, ఖానాపూర్, కడెం, దస్తురాబాద్ మండలాల్లో ఆదివాసులు, గిరిజనులు అనేక మంది ఉన్నారన్నారు. ఈ ప్రాంతాల నుండి ఐటీడీఏకు వెళ్లడానికి సరైనటువంటి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రైయివేట్ వాహనాలు ఆశ్రయించాల్సిన అవసరం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ఉట్నూర్ నుండి ఇంధన్‌పల్లి వయా కలమడుగు, బుట్టాపూర్ మీదుగా దస్తురాబాద్ మండలం దేవుని గూడెం నుండి కడెం మీదుగా మండలంలో నచ్చన్ ఎల్లాపూర్, లింగాపూర్, ఖానాపూర్ వరకు బస్సు నడిపిస్తే ప్రజలకు ప్రయాణ సౌకర్యం సులువుగా ఉంటుందన్నారు. ఖానాపూర్ నుండి అటు నిర్మల్, జన్నారం ప్రాంతంలో ఎక్కువ బస్సు సౌకర్యాలున్నాయని, ఖానాపూర్, కడెం, దస్తురాబాద్ ఈ మండలాల్లో సౌకర్యం లేదని తెలిపారు. ఈ రూట్ మ్యాప్‌ను పరిశీలించి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం లింగన్న, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు గుజ్జుల గజ్జన్న, చిన్ను పటేల్, ధర్మన్న పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణలో భాగస్వాములు కావాలి

- -హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎయిడ్స్ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎయిడ్స్, కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమ అధికారి డాక్టర్ ఎం.గజానన్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో యువజన ఉత్సవ కార్యక్రమంలో భాగంగా హెచ్‌ఐవీ ఎయిడ్స్ అవగాహనపై డిగ్రీ కళాశాల విద్యార్థులకు 2కె, 5కె పరుగు పందెం పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కల్పించి, హెచ్‌ఐవీ, ఎయిడ్స్, సుఖవ్యాధులు, టీబీ, డ్రగ్స్ వాటికి గురికావడంపై అవగాహన కల్పించి, ఇతరులకు అవగాహన కలిపించాలని తెలియజేశారు. పరుగు పందెం పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందించారు. మొదటి బహుమతి రూ.1000, రెండవ బహుమతి రూ.750, మూడవ బహుమతి రూ.500తో పాటు సర్టిఫికెట్‌లు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ బహుమతులను ఆగస్టు 12న అంతర్జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయంలో జిల్లా అధికారుల చేత విజేతలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాగరాజు, రాజశేఖర్, బానురేఖ, సరిత సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి బాసట



నవతెలంగాణ-కడెం

నిరుపేద కుటుంబానికి బాసటగా మానవసేవే మాధవసేవ ఫౌండేషన్ సభ్యులు నిలిచారు. మండలంలోని అంబారిపేట్ గ్రామానికి చెందిన సిరివెని సత్తన్న బ్రెయిన్ స్ట్రోక్ ఆపరేషన్ పది రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ హాస్పిటల్‌లో జరిగింది. వైద్య ఖర్చులు ఎక్కువవుతాయని డాక్టర్లు తెలిపారు. విషయం తెలుసుకున్న మానవసేవే మాధవసేవ ఫౌండేషన్ ఫౌండర్ శెట్టిపెల్లి మహేందర్ తన ఫౌండేషన్ తరపున బుధవారం రూ.5000, ఐఎస్ఆర్ గ్రూప్ నుండి మెరుగు ప్రవీణ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి రూ.10,000, పెద్దూరి గణేష్ రూ.5000, మిగతా సభ్యులు సహకారంతో మొత్తం డబ్బులు రూ.31,200ను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు తాళ్లపెల్లి రమేష్, కొప్పుల నారాయణ, శేట్‌పెల్లి నారాయణ, రేంకల శ్రీనివాస్, మల్యాల స్వామి, పెరగాని మార్కండి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ తీర్పు అభినందనీయం



నవతెలంగాణ-నార్నూర్

సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం అభినందనీయమని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జాదవ్ రాందాస్ అన్నారు. బుధవారం మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలోని అన్నాభావు సాఠే విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వర్గీకరణ తీర్పును స్వాగతిస్తూ గ్రామంలో ర్యాలీ తీశారు. అనంతరం ఒక్కరి నొక్కరు స్వీట్లు తినిపించారు. కార్యక్రమంలో ఎమార్పీఎస్ మండల ఇన్‌చార్జి బోస్లే సంతోష్, మాతంగ్ రుషి సంస్థాన్ కేంద్ర అధ్యక్షులు సూర్యవంశీ పండరి, బీజేపీ నాయకులు కోటగిరి విశాల్, మాజీ ఉపసర్పంచ్ విష్ణు ఫడ్, నాయకులు ఇరాలే విఠల్, అరవింద్, యూత్ సభ్యులు గోపాల్, రాజ్ వీర్ ఉన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



నవతెలంగాణ-కడెం

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటించాలని ఏఎస్ఐ దేవ్ అన్నారు. బుధవారం మండలంలోని అంబారిపేట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేవ్ మాట్లాడారు వాహనాదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను నివారించాలని కోరారు. ద్విచక్ర వాహనదారు తప్పకుండా హెల్మెట్‌తో పాటు వాహనానికి సంబంధించిన ధృవపత్రాలు కలిగి ఉండాలన్నారు. మైనర్‌లకు వాహనాలు ఇవ్వద్దన్నారు. నియమాలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వార సంత వేలంపాట

నవతెలంగాణ -ముధోల్



నియోజకవర్గ కేంద్రంమైన ముధోల్ వార సంత 2024-2025 సంవత్సరానికి గాను బుధవారం వారపు సంత వేలంపాటను మేజర్ పంచాయతీ ఈఓ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించగా గ్రామానికి చెందిన బి. సాయినాథ్ రూ.91,000 దక్కించుకున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అనూష, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, మాజీ ఉపసర్పంచ్ సంజీవ్, మాజీ వార్డ్ సభ్యులు, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

శిలాఫలకం ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ-ఖానాపూర్



పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నూతనంగా నిర్మించబోతున్న వాటర్ ట్యాంకులు, పైప్ లైన్‌కు శిలాఫలకం ఏర్పాటు కోసం బుధవారం మున్సిపల్ ఆధ్వర్యంలో భూమి పూజ కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అమృత్ స్కీం-2 కింద మంజూరైన నూతన రెండు వాటర్ ట్యాంకులు, పైప్ లైన్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. భూమి పూజ చేసి ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు శిలాఫలకం ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ కిషోర్ నాయక్, కురుమ శ్రీనివాస్, నాయకులు పరిమి సురేష్, అమానుల్లా ఖాన్, షబ్బీర్ పాషా, కమిషనర్ మనోహర్, డీఈ సంతోష్ జాదవ్, ఎంసీ కిషన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, సలీం ఖాన్, లాండేరి రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

నవతెలంగాణ-దహెగాం



మండలంలోని కల్వడా(తాండ) గ్రామానికి చెందిన ఇస్లావాత్ బాలుకు చెందిన ఎద్దు బుధవారం ఉదయం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ సమీపంలోని పొలంలో మేతకు వెళ్లిన ఎద్దు విద్యుత్ స్తంబానికి అమర్చిన సపోర్ట్ వైర్‌కి తగలగానే షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందిదన్నారు. సపోర్ట్ వైర్‌కు మధ్యలో ఇన్సూలేటర్ లేకపోవడంతో షాక్ తగిలిందని దీనికి పూర్తిగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. వ్యవసాయ పనులు విస్తృతంగా నడుస్తున్న తరుణంలో చేదోడు వాదోడుగా ఉంటే ఎద్దు మృతి చెందడంతో బాధిత మహిళ కన్నీరు మున్నీరుగా రోదించింది. ఎద్దు విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని, నష్టపోయిన తనకు పరిహారం అందించాలని బాధిత రైతు కోరుతున్నాడు.

చిల్డ్రన్ పార్క్ అభివృద్ధికి చర్యలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్ పార్క్ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని పిల్లల ఉద్యానవనాన్ని బుధవారం ఉదయం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, మున్సిపల్ కమిషనర్ భుజంగరావుతో కలిసి పరిశీలించి వాకర్లను అడగక పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ కోసం ఏర్పాటు చేసిన ట్రాక్‌పై బురద లేకుండా పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు. యోగా షెడ్ నిర్మించడానికి, నీటి వసతి కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ లోకేశ్వరరావు, పంచాయతీరాజ్ శాఖ ఈఈ ప్రభాకర్, డీపీఓ బిక్షపతి, అధికారులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

న్యాయ వ్యవస్థను కాపాడే న్యాయవాదులకే రక్షణ లేదని రాష్ట్రంలో పలు ప్రాంతాలలో న్యాయవాదులపై దాడులు జరుగుతున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలని సిర్పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సిర్పూర్ జూనియర్ సివిల్ కోర్టు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పెద్దపెల్లి జిల్లాలో న్యాయవాదుల దంపతుల హత్య ఘటన, సోమవారం జనగాం జిల్లాలో అమృతరావు, కవిత దంపతులకు జనగామ పోలీస్ స్టేషన్‌లో దాడికి పాల్పడ్డారన్నారు. కేసుకు సంబంధించిన విచారణకు స్టేషన్‌కు వెళ్లిన వారిపై ఎస్ఐ, సీఐలు దురుసుగా మాట్లాడారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గణపతి, సీనియర్ న్యాయవాదులు రైస్ అహ్మద్, శంకర్‌రావు, దయరాజ్ సింగ్, బి.శ్రీనివాస్, సీహెచ్. శ్రీనివాస్, గంట కళ్యాణ్, సతీష్, మతిన్, దివాకర్ పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవ కరపత్రాలు విడుదల



నవతెలంగాణ-కెరమెరి

ఈనెల 9న ఆదివాసీ దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలను తుడుందెబ్బ, రాజ్ గొండ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్ మాట్లాడుతూ గ్రామాల్లో ఆదివాసీ దినోత్సవాన్ని జరుపుకోవాలన్నారు. జోడేఘాట్‌లోని కుంరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, హట్టి బేస్ క్యాంప్, సాకడ చౌరస్తా తదితర ప్రదేశాల్లోఆదివాసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో నిర్వహించే జెండావిష్కకరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఆదివాసుల తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి మండల అధ్యక్షులు మడావి రఘునాథ్, సాంగ్వి రాయిసెంటర్ సార్‌మేడి కుంరం అంబారావు, కూడ్మేత సోము, పెందూర్ ఆనంద్ రావు, పెందూర్ వినేష్, ఆత్రం రాము, కుంరం సాగర్, కొలాం సంఘం యువజన సంఘం నాయకులు సోనేరావు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-సిర్పూర్(టి)

నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఇతరుల దగ్గర తక్కువ రేటుకు కొని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాగజ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి మహారాష్ట్రకి పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మంగళవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు సిర్పూర్ మండలంలోని వేంపల్లి గ్రామంలో తనిఖీలు చేశారు. కోయవాగు గ్రామానికి చెందిన ఎండీ హఫీజ్‌కి చెందిన టాటా సుమోను తనిఖీ చేయగా అందులో 8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. బియ్యాంతో పాటు వాహనాన్ని సిర్పూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. ఈ తనిఖీలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ వెంకటేష్, పోలీసులు మధు, రమేష్ పాల్గొన్నారు.

ట్రస్మా బలోపేతానికి నిరంతర కృషి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాల సంఘ(ట్రస్మా)ను బలోపేతం చేస్తానని నూతనంగా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన పెద్దపల్లి కిషన్ రావ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు పరదేశి దేవభూషణం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రస్మా రాష్ట్ర నూతన అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నికైన పెద్దపల్లి కిషన్ రావ్, న్యాయ సలహాదారునిగా ఎన్నికైన రాపర్తి రవీందర్‌లను ట్రస్మా జిల్లా, మండల నాయకులు పూలమల శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా జిల్లా అధ్యక్షునిగా తనను ఆదరించారని తన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో అసోసియేట్ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర ట్రస్మా అధ్యక్షులు మధుసూదన్‌కు ధన్యవాదాలు తెలిపారు. న్యాయ సలహాదారుడు రాపర్తి రవీందర్ మాట్లాడుతూ ప్రైయివేట్ పాఠశాలల న్యాయమైన సమస్యల పరిష్కారనికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవభూషణం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి రాజేంద్రప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ జితేష్, స్పోక్‌పర్సన్ నరేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాధాకృష్ణ చారి, మాలిక్, జిల్లా నాయకులు తులసి, తిరుపతి, తులసీదాసు పాల్గొన్నారు.

పులి భయం గుప్పిట్లో గ్రామాలు

- నాలుగేండ్ల తర్వాత గిరిజన గూడాల్లోకి
- అడుగు జాడల గుర్తింపులో అధికారులు



2020లో చిర్రకుంట వద్ద రోడ్డు దాటుతున్న పులి(ఫైల్)



పులి దాడిలో మృతి చెందిన ఆవు యజమానికి నష్టపరిహారం ఇస్తున్న అటవీ సిబ్బంది

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కవ్వాల్ టైగర్ జోన్ కోర్ ఏరియాలో ఉన్న జిల్లాలో సిర్పూర్ నియోజకవర్గ ప్రాంతంలో పులులు సంచరిస్తున్నాయి. తడోబా అభయారణ్యం నుండి పులులు ప్రాణహిత గుండా జిల్లాలో ప్రవేశిస్తున్నాయి. ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని కేవలం వాంకిడి మండల పరిసర ప్రాంతాల్లో అప్పుడప్పుడు కనిపిస్తూ ఉంటుంది. ఆసిఫాబాద్, తిర్యాణి, రెబ్బెన, కెరమెరి, జైనూర్, లింగాపూర్, సిర్పూర్(యు) మండలాల్లో పులిసంచారం లేదు. ఈ ప్రాంతాల్లో ఎక్కువగా గిరిజనులు అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలో కనిపించిన పులి బుధవారం నాటికి పెద్దవాగు ద్వారా తిర్యాణి అటవీ రేంజ్‌లోకి ప్రవేశించడంతో పాటు ఒక ఆవుపై దాడి చేసి చంపింది. ఆవు యజమానికి తక్షణ సాయం కింద అటవీ అధికారులు రూ.5000 అందజేశారు. పులి బుధవారం కూడా అదే ప్రాంతంలో సంచరిస్తుండడంతో గిరిజన గ్రామాలు పులి భయంతో వణికి పోతున్నాయి.

పులి భయం గుప్పిట్లో గ్రామాలు

సోమవారం ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాల్లో కనిపించిన పులి మంగళవారం సాయంత్రం వట్టివాగు సమీపంలోని ఎర్రగుట్ట వద్ద ఆవును చంపింది. పులి ప్రస్తుతం ఇదే ప్రాంతంలో తిరుగుతుండడంతో గిరిజన గ్రామాలు వణికి పోతున్నాయి. చేనులలో పెరిగిన గడ్డి తీయడంతో పాటు ముమ్మరంగా పనులు కొనసాగుతున్న నేపథ్యంలో అటవీ ప్రాంత సమీపంలోని చేన్లలోకి వెళ్లడానికి జంకుతున్నారు. ఆసిఫాబాద్ మండలంలోని పాడిబండ గ్రామపంచాయతీలోని మందపల్లితో పాటు పలు గ్రామాలు, తిర్యాణి మండలంలోని తోయగూడా, ఆరెగూడ, గోవుర్ గూడ, డొంగర్‌గాం, దేవాయిగూడ, పంగిడి, పంగిడిమాధర, బుగ్గగూడ, భీంజీగూడ, రెబ్బెన మండలంలోని చోపిడి, ఖైరిగూడ, గోలేటికి కూడా పులి ముంపు పొంచి ఉంది. అన్ని గిరిజన గ్రామాలు కావడంతో పులి భయంతో ఉన్నాయి.

పులి అడుగుజాడల్లో అధికారులు

ఆదివారం వరకు కాగజ్‌నగర్ పరిసర ప్రాంతాల్లోని అంకుసాపూర్ వద్ద ఉన్న పులి సోమవారం నాటికి జిల్లా కేంద్రానికి సమీపంలోకి రావడం, మంగళవారం తిర్యాణి మండలం వైపు వెళ్లడంతో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం పులి అడుగులను గుర్తిస్తూ, ఆయా గ్రామాలను అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పులిని రక్షించడంతో పాటు ప్రజలకు హాని కలగకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. మంగళవారం ఎర్రగుట్ట వద్ద ఆవును చంపగా పులిని గుర్తించడానికి కెమెరాలు ఏర్పాటు చేశారు.

నాలుగేండ్ల తర్వాత గిరిజన గూడాలలోకి..

2020 మే నెలలో జిల్లా కేంద్రానికి సమీపంలోని చిర్రకుంట ప్రధాన రహదారిపై పులి కనిపించడంతో వారం రోజుల పాటు ప్రజలు ఆ దారిలో నడవడానికి కూడా భయపడ్డారు. నాలుగు సంవత్సరాల తర్వాత మళ్లీ పులి గిరిజన గూడల్లోకి అడుగు పెట్టింది. పులి మైదాన ప్రాంతంలో మాత్రమే తిరుగుతోంది. ప్రస్తుతం తిర్యాణి మండలం మొత్తం కొండలు గుట్టలతో కూడుకొని ఉండడం, పులి సంచరించడానికి అనువైన ప్రదేశం కాకపోవడంతో తిరిగి వెళ్ళిపోతుందని అధికారులు చెబుతున్నారు. 2020లో ఇలాగే ఐదు రోజులు తిరిగిన పులి తిరిగి వెళ్ళిపోయింది. అదే ప్రస్తుతం పునరావృతం అవుతుందని చెబుతున్న మాటలు నిజం అవుతాయా లేదా వేచి చూడాలి.

పులి పయనమెటు...?

ప్రస్తుతం జిల్లాలో తిరుగుతున్న పులి కొత్తగా వచ్చిందని ఇంకా దానిని గుర్తించి పేరు నిర్ణయించలేదని అధికారులు తెలుపుతున్నారు. అయితే సాధారణంగా పులి వేట కోసం సాయంత్రం ఐదు గంటల నుండి ఉదయం 6 గంటల వరకు తిరుగుతూ ఉంటుందని చెబుతున్న అధికారులు ఈ సమయంలో 40 నుండి 50 కిలో మీటర్లు తిరిగే అవకాశం ఉంటుందంటున్నారు. ఒకవేళ ఇలా తిరిగితే పులి ఎటువైపు వెళుతుంది అనేది ఇప్పుడు చర్చగా మారింది. ఏది ఏమైనా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి.

తిర్యాణి మండలంలో సంచరిస్తోంది

- నీరజ్ కుమార్ టిబ్రేవాల్, జిల్లా అటవీ శాఖ అధికారి.

పులి ప్రస్తుతం తిర్యాణి మండలంలో సంచరిస్తోంది. ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు పులి సంరక్షణ కోసం అటవీ అధికారులకు సహకరించాలి. అటవీ సిబ్బందిని గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించడానికి అన్ని ఏర్పాట్లు చేసాం. రాత్రిపూట ఆయా గ్రామాల ప్రజలు బయట తిరగకూడదు. ఎక్కడైనా పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలి.


గల్లంతైన యువకుని మృతదేహం లభ్యం

నవ తెలంగాణ-తిర్యాణి



మండలంలోని గుండాల జలపాతంలో గల్లంతైన పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన సంగి రిషి ఆదిత్య మృతదేహం బుధవారం జలపాతం మడుగులో లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. కాగా సోమవారం ఉదయం మిత్రులతో కలిసి జలపాతాన్ని చూడడానికి వచ్చిన రిషి సెల్ఫీ తీసుకునే క్రమంలో జలపాతంలో జారిపడి గల్లంతయ్యాడు. మృతుడి అన్న సంగే రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా గల్లంతైన మృతదేహాన్ని ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, రెబ్బెన సీఐ పర్యవేక్షణలో గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం లభ్యమయింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యువకులు జల్సాల కోసం ఇంట్లో అమ్మానాన్నలకు చెప్పకుండా వచ్చి ఇక్కడ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా స్విమ్మింగ్ రాని వాళ్ళు కూడా వాటర్ లోకి దిగి ఫోటోలు, సెల్ఫీలు దిగడం, రీల్స్ చేయడం వంటివి చేస్తున్నారన్నారు. ఇటువంటి రీల్స్ చేయడం, సెల్ఫీలు దిగె క్రమంలో యువత చూసుకోకుండా జలపాతంలో ప్రమాదవశాత్తు పడి మృత్యువాత పడి అమ్మానాన్నలకు శోకాలను మిగులుస్తున్నారని తెలిపారు. యువకులు జలపాతం వద్ద ఉన్న సూచనలు, నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు ఏం చేస్తున్నారో చూడాలన్నారు. యువత గుండాల జలపాతం దగ్గరికి వెళ్ళినప్పుడు జాగ్రత్తలు తీసుకోలని సూచించారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత



నవతెలంగాణ-చింతలమానేపల్లి

మండలంలోని గూడెం గ్రామంలో అక్రమంగా ఆవులను మహారాష్ట్రలోని అహెరి నుండి కౌటాల సంతకు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు హిందు వాహిని కమిటీ సభ్యులు బుధవారం పట్టుకున్నారు. ఈ విషయంపై ఎస్సై నరేష్‌కు తెలియజేయడంతో వెంటనే స్పందించి అక్రమంగా ఆవులను తరలిస్తున్న బోలేరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆవులను అక్రమ రవాణా చేస్తున్న నలుగురుపై కేసు నమోదు చేసి, ఆవులను సిర్పూర్ గోశాలకు తరలించినట్లు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-వాంకిడి

మండల కేంద్రానికి చెందిన సతీష్, పురుషోత్తంకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అందించారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో వాటిని పంపిణీ చేసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుకారం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలి



నవతెలంగాణ-కెరమెరి

ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ పలు రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని జిల్లా విద్యాధికారి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ధనోర ఉర్దూ, తెలుగు మీడియం పాఠశాలలను తనిఖీ చేసి మాట్లాడారు. అమ్మ ఆదర్శ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయ, విద్యార్థుల, మధ్యాహ్న భోజన రికార్డులను పరిశీలించారు. పాఠశాలలకు సంబంధించిన ప్రతి రికార్డును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జాతీయ సాధన సర్వే కార్యక్రమంలో భాగంగా మూడో తరగతి విద్యార్థులను ప్రణాళిక ప్రకారం సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులు రైమ్స్ చదివి వినిపించడంతో సంతృప్తి చెందారు. డీఈఓ వెంట జిల్లా కోఆర్డినేటర్, మధుకర్, మండల నోడల్ అధికారి ఆడే ప్రకాష్ ఉన్నారు.

వాహన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన వాహన పన్ను సకాలంలో చెల్లించి ధ్రువపత్రాలను చెల్లుబాటులో ఉంచుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఎల్. రాంచందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన ఫిట్నెస్, పర్మిట్, వాహన భీమా, పొల్యూషన్, లైసెన్స్ ఇతర ధ్రువపత్రాలను చెల్లుబాటులో ఉంచుకోవాలని, వాహనం వయసు 15 సంవత్సరాలు దాటితే స్క్రాప్ చేసుకోవాలని, లేనిచో ధ్రువపత్రాలు చెల్లుబాటులో ఉంచాలని, వాహన పన్ను, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు తనిఖీలలో పట్టుబడితే వాహనం పన్నుపై అపరాధ రుసుము అదనంగా వసూలు చేయడం జరుగుతుందని, వాహనదారులు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.

పారిశుద్ధ నిర్వహణతో ప్రజా ఆరోగ్యానికి కృషి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

నవతెలంగాణ-రెబ్బెన

పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా చేపడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కార్యాలయ రికార్డులు, ధరణి పోర్టల్ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నిర్వహించే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొనడంతో పాటు ప్రజలను భాగస్వామ్యులను చేయాలని సూచించారు. అనంతరం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, వసతి గృహాలను సందర్శించి మొక్కలు నాటిన తర్వాత పాఠశాలలోని వంటశాల, తరగతి గదులు, రికార్డులు, సరుకుల నిల్వలు, రిజిస్టర్లు పరిశీలించి పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వారానికి ఒకసారి నాన్ వెజ్ పెట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని, ఉన్నత స్థానాలలో నిలిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు నుంచి పేరు తీసుకురావాలని అన్నారు. సింగరేణి సంస్థ ఏరియా జనరల్ మేనేజర్‌తో మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో కేటాయించిన ప్రకారంగా మొక్కలు నాటాలని, సంబంధిత శాఖల సమన్వయంతో లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, సింగరేణి సంస్థ ఏరియా జనరల్ మేనేజర్, తహసీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కెరమెరి : పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జెడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణ అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని సావర్ ఖేడ, సర్దాపూర్, మెట్టపిప్రి గ్రామాల్లో మొక్కలు నాటారు. మురుగు కాలువల పూడిక తీత పనులను పరిశీలించారు. మెట్ట పిప్రి గ్రామంలో కంపోస్టు తయారీపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అంజత్ పాషా, ఏపీఓ మల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కౌటాల : వ్యాధుల నివారణకు పారిశుధ్య పాటించాలని ఎంపీడీఓ కోట ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ముత్యంపేట్ గ్రామ పంచాయతీని సందర్శించి పారిశుద్ధ పనులు పరిశీలించినంతరం నోడల్ అధికారి గావుడె హనుమంతుతో కలిసి గ్రామ పంచాయతీలో మొక్కలు నాటారు. మండల కేంద్రంలో ఎస్సై మధూకర్‌తో కలిసి పారిశుద్ధ పనులు చేపట్టారు.

తిర్యాణి : స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీలో పంచాయతి కార్యదర్శి రాజేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛత కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, బోదకాలు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున మురుగు కాలువలను శుభ్రం చేసి ఆయిల్ బాల్స్ వేశారు.



రెబ్బెన : మొక్కలు నాటుతున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అధికారులు



కెరమెరి



కౌటాల



తిర్యాణి

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును సరికాదు



నవతెలంగాణ-జన్నారం

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని జాతీయ మాల మహానాడు మండల కమిటీ సభ్యులు అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బ తీసేవిధంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయాల కోసం మాల, మాదిగల మధ్య చిచ్చులు పెట్టవద్దని, ఇచ్చిన తీర్పుపై పునరాలోచించాలని కోరారు. సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ వేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నాయకులు బెంజిమన్, దేవేందర్, బాలరాజు, దేవయ్య, మాణిక్యం, జక్కుల సురేష్, కోడె ఇసాక్, బొట్ల సంజీవ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పనుల పరిశీలన

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని మామిడిగూడెం, చిన్న ధర్మారం, కాసిపేట, ముత్యంపల్లి, పల్లంగూడ, బుగ్గగూడ గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి డీటీడీఓ గంగారాం, డివిజన్ పంచాయతీ అధికారి షేక్ సప్దర్ అలీ పరిశీలించారు. ఈ సంధర్భంగా మురికి కాలువల శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై, బ్లీచింగ్ పౌడర్ తదితర అంశాలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీ, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, శ్రీధర్, మేఘన, రమేష్, సురేష్, వీఓఏ అంజయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయ హస్తంతో రూ. 12 లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలి

నవతెలంగాణ-జన్నారం

అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించాలని, బీజేపీ ఎస్సీ మోర్చా మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు కొండ నరేష్ జన్నారం మండల సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండల తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డికి బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల నిర్వహించిన ఎస్సీ డిక్లరేషన్‌లో ఇచ్చిన ప్రధాన హామీలైన అంబేద్కర్ అభయహస్తం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి రుణాలు, షెడ్యూల్డ్ కులాల సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునః నిర్మాణం తదితర అంశాలకు రాష్ట్ర బడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎస్సీ ఉప కులాలు, మాల, మాదిగ కార్పొరేషన్లకు సంవత్సరానికి రూ.750 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రతి ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందజేయాలన్నారు. ఎస్సీ హాస్టల్స్ పునః నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే కేటాయించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికై సబ్సిడీ రుణాలకు సంవత్సరానికి రూ.1000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరాచారి మహేష్ పాల్గొన్నారు.

దండేపల్లి : పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేరబెల్లి రఘునాథరావు అన్నారు. బుధవారం మండలంలోని వెలగనూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుంచి మంచి ఆశయాన్ని ఎంచుకుని దానికి అనుగుణంగా చదువుకున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ గురువయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి



నవతెలంగాణ-జన్నారం

మొక్కలు నాటడమే కాదు వాటిని పూర్తిస్థాయిలో సంరక్షించి వృక్షాలుగా తయారు చేసినప్పుడే ఫలితం ఉంటుందని ఎంపీడీఓ శశికళ అన్నారు. బుధవారం మండలంలోని పొన్కల్ గ్రామపంచాయతీలో కమ్యూనిటీ సోక్ ఫిట్స్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మిడ్ డే మిల్స్‌ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం రెండాగూడ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటారు. అనంతరం మంచినీటి బావులను పరిశీలించి క్లోరినేషన్ చేపట్టారు. కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, ఇన్‌చార్జి ఎంపీఓ జలందర్, పంచాయతీ కార్యదర్శి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్ రేండ్లగూడ కార్యదర్శి శ్రీనివాస్ అంగన్‌వాడీలు ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. హెల్త్ అసిస్టెంట్ కమలాకర్ విద్యార్థులకు ఆరోగ్యంపై పలు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి లావణ్య ఉపాధ్యాయులు రవీందర్ అంగన్‌వాడీ టీచర్లు జాడి సంజీవరాణి, గంజాయిల జమున, ఫీల్డ్ అసిస్టెంట్ భూమయ్య, సందీప్ పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం సభకు లక్షెట్టిపేట నాయకులు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

బజార్హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో నిర్వహించే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కతజ్ఞతా సభకు లక్షెటిపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.. బుధవారం పిప్రి గ్రామంలో డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో జరిగే కతజ్ఞత సభకు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు సభలో పాల్గొనేందుకు మండల అధ్యక్షులు పింగిలి రమేష్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు.

ఉద్యోన్నతిపై వెళ్తున్న అధికారికి సత్కారం



నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి ఏరియా ఇంజనీర్ జోస్యుల నాగరాజు పదోన్నతిపై ఏఎంపీహెచ్‌ఈఎల్ ఎండీగా ప్రమోషన్‌పై విజయవాడ వెలుతున్న నేపథ్యంలో ఆర్కేపీ సీఎస్పీ కార్మికులు, అధికారులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఆర్కేపీ సీఎస్పీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. గతంలో 2 సార్లు 1989, 2014లలో సిఎస్పీలో విధులు నిర్వర్తించి తిరిగి ఏరియా ఇంజనీర్‌గా పనిచేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం నూతన సబ్ స్టేషన్ ప్రారంభించారు. రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్‌ను ఏరియా ఇంజనీర్ నాగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ జె.నాగరాజు, సీఎస్పీ ఇన్‌చార్జి ఇంజనీర్ ఏ.చంద్రమౌళి, డీవైఎస్సీ అశోక్ రెడ్డి, పిట్ సెక్రటరీ హరిరామకృష్ణ ఎలక్ట్రికల్ సూపర్ వైజర్ గంగాధర్, వేణు, మెకానికల్ సూపర్‌వైజర్స్ కల్లెపల్లి శ్రీనివాస్ మహేందర్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015 ఆగస్టు 7న చెన్నైలో జరిగిన కార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రారంభించి, భారత చేనేత లోగోను ఆవిష్కరించడంతో పాటు ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా పరిగణిస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. ఎంతో నైపుణ్యంతో కూడిన వృత్తి చేనేత రంగమని, ప్రస్తుత కాలంలో సరైన ఆదాయం లేక చేనేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు పెద్ద ఎత్తున రాయితీలు కల్పించి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



నస్పూర్‌లో..



దండేపల్లిలో..

నస్పూర్ పద్మశాలి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వేముల సురేష్, లక్ష్మీ గణపతి, శివ మార్కండేయ, దుర్గాదేవి ఆలయ ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, కుసుమ శంకర్, సట్యారి రవీందర్, కుంట రామన్న, మెండె వెంకటి, క్యాతం రాజేష్, కన్నం సాంబయ్య పాల్గొన్నారు.

దండేపల్లి : మండల పద్మశాలి సంఘం, వస్త్ర ఉత్పత్తి వ్యాపారుల సంఘం, కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ చేనేత పవర్ లూమ్స్ వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం గుడ్డ ఉత్పత్తి ఆర్డర్లు ఇవ్వాలని, కార్మికులకు చేతినిండా పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు వడ్డేపల్లి దేవయ్య, వడ్నాల శంకర్, బూర్ల వెంకటేశ్వర్లు, అలిశెట్టి లక్ష్మణ్, కుడికాల రాజు, అయ్యోరి సత్యం, ఎనకందుల రాజమౌళి, ఎనగందుల సత్యం పాల్గొన్నారు.

తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమైనవి

నవతెలంగాణ-మంచిర్యాల

తల్లి పలు శిశువులకు ఎంతో శ్రేష్ఠమైనవని మమతా తరంగిణి సభ్యులు తెలిపారు. బుధవారం పట్టణంలోని రెడ్డికాలనీ, సంజీవయ్య కాలనీలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా మమతా తరంగిణి అద్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అప్పుడే పుట్టిన శిశువులకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని తెలిపారు. తల్లి పాల తోనే శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. చన్నారులకు అక్షర అభ్యాసం, అన్న ప్రాసన కార్యక్రమాలు నిర్వమించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ మంజుల, లతా, నాగమణి,



మంచిర్యాలలో..



దండేపల్లిలో..

చిదానంద కుమారి, చంద్రకళ, కరుణలతో పటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గూడెంలో తల్లిపాల వారోత్సవాలు

దండేపలి : మండలంలోని గూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం అక్షరాభ్యాసం నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అంగన్‌వాడీ టీచర్ గోపతి శైలజ పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాకర్ అంగన్‌వాడీ టీచర్లు గోవర్ధన రమా, దమ్మ స్వప్న, వసంత, ఏఎన్ఎం విజయ, ఉపాధ్యాయులు, గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

హలో మాల.. ఛలో ఢిల్లీ

- ఎస్సీలందరికీ సమన్యాయం చేయాలి

నవతెలంగాణ-జైపూర్

ఏబీసీడీ వర్గీకరణపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న మాల హక్కుల సాధన కోసం మంచిర్యాల జిల్లాకు చెందిన మాల కుల సంఘాల నాయకులు బుధవారం ఢిల్లీ బయలుదేరారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తీర్పు ఇవ్వడం అప్రజాస్వామికమని మాలల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉన్నాయని నాయకులు ఆరోపిస్తున్నారు. సుప్రీం కోర్టు ఏడుగురు ధర్మాసనంలో ఆరుగురు ఏకపక్షంగా కుట్ర పూరిత నిర్ణయం తీసుకోగా అందులో మహిళా న్యాయమూర్తి బేల యంత్రివేది సదరు తీర్మాణం సరైంది కాదని ఖండించారని తెలిపారు. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం లేకుండా సుప్రీం కోర్టులో బీజేపీ నాయకుల కుట్రతో ఈ తీర్మాణానికి శ్రీకారం చుట్టారని మాల సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. రాజ్యాంగం ప్రకారం దీనిని వ్యతిరేకిస్తూ 59 కులాలు కలిసే ఉండాలని ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా విన్పించనున్నామని తెలిపారు. ఢిల్లీలో ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సామాజిక నిరసన దీక్షలు చేపట్టడం జరుగుతుందని మాల మహనాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మన్ తెలిపారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పలిగిరి



కనకరాజు, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నక్క శ్రీనివాస్, మంచిర్యాల నియోజకవర్గం ఇన్‌చార్జి గరిసె రామస్వామి, జైపూర్ మండల అధ్యక్షుడు శీలం వెంకటేశం, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు గజెల్లి రాయమల్లు, మందమర్రి పట్టణ అధ్యక్షుడు దాసరి రాములు, ఉపాధ్యక్షులు బండ రవి, సీనియర్ నాయకులు బొజ్జ శరత్, మేడ రాజలింగు పాల్గొన్నారు.

జన్నారంలో బీసీ కమిషన్ దివస్



నవతెలంగాణ-జన్నారం

బీసీ కమిషన్ దివాస్ సందర్భంగా మండల బీసీ సంఘం, సోమవారం బీసీ కమిషన్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంఘం జెండాను ఆవిష్కరించారు. బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా, బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం మంచిర్యాల జిల్లా కోకన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 1990 ఆగస్టు 7వ తేదీన బహుజన బాంధవుడు మాజీ ప్రధాన మంత్రి కీర్తిశేషులు వీపీ సింగ్ మండల కమిషన్ సిఫారసుల అమలు నిర్ణయం ప్రకటించారు. 1992 నుండి బీసీ కులాల వారికి విద్య ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్‌లు అమలు జరుగుతున్నదన్నారు. బీపీ మండల్ మండల కమిషన్ చైర్మన్‌గా సిఫారసు చేసిన అంశాలలో కేవలం రిజర్వేషన్ల గురించి మాత్రమే మాజీ ప్రధాన మంత్రి వీపీ సింగ్ అమలుకు ఆదేశించారన్నారు. 1992 నుంచి విద్యార్థులుగా బీసీలు, ఉద్యోగస్తులుగా బీసీలు రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. అంటే అది వీపీ సింగ్, బీపీ మండల్ పుణ్యమే అని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ కదార్ల నరసయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, కొక్కుల రాజేందర్, వడ్డెర సంఘం నాయకుడు కుంట మహేష్, మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రాగుల శంకర్, బ్రహ్మయ్య సత్యన్న చారి పాల్గొన్నారు.

చెత్త సేకరణ నిరంతరం కొనసాగాలి

నవతెలంగాణ-జైపూర్

గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటింట చెత్త సేకరణ నిరంతరం కొనసాగాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు ఆదేశించారు. మండలంలోని ముదిగుంట, మిట్టపల్లి, కానుకూరు గ్రామాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోడ్ల మీద నీరు నిల్వకుండా చూడటంతో పాటు ప్లాస్టిక్ చెత్త కన్పించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించే



విధంగా గ్రామీణలకు అవగాహన కల్పించాలని, వారంలో ఒక రోజు నీటి పాత్రలను ఆరబెట్టుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయతీల పరిధిలో పారిధ్య పనులు నిరంతరం కొనసాగాలని సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు, కార్యదర్శులు సురేష్, సురేందర్, ప్రవీన్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత టైగర్ జోన్‌గా మారుద్దాం



నవతెలంగాణ-జన్నారం

ప్లాస్టిక్ రాయితమైన టైగర్ జోన్‌గా మారుద్దామని, వన్యప్రాణులను రక్షిద్దామని ఫారెస్ట్ సెక్షన్ అధికారి రవికుమార్ అన్నారు. బుధవారం స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వస్తువులను, ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని వాటితో క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. ప్లాస్టిక్ బదులు కాగితపు, బట్ట సంచులను వాడాలని సూచించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ గౌడ్, బీట్ ఆధికారి ముజీబొద్దీన్, ఇన్‌చార్జి తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయండి

- ఎంపీడీఓ సత్యనారాయణ



నవతెలంగాణ-జైపూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతం చేయాలని భీమారం ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యనారాయణ అన్నారు. భీమారం మండలం కాజిపల్లి, భూర్గుపల్లి గ్రామాలలో బుధవారం పర్యటించిన ఆయన గ్రామ పంచాయతీల పరిధిలో కొనసాగుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను పరిశీలించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల పరిధిలో చేపడుతున్న పారిశుధ్యం పనులు పరిశీలించారు. ఈ సంధర్భంగా భూర్గుపల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలను సంధర్శించి విద్యార్థుల విద్యాభ్యాసం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సంధర్శించిన ఆయన కేంద్రాలలో నిల్వలు తనిఖీ చేసిన ఆయన అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వండి పెడుతున్న మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జీనత్ ఉన్నారు.

జాతీయ సాధన సర్వేకు విద్యార్థులను సన్నద్ధం చేయండి



నవతెలంగాణ-జైపూర్

2024 నవంబర్ నెలలో నిర్వహించనున్న జాతీయ సాధన సర్వే పరిక్షలకు విద్యార్థులను సంసిద్దులను చేయాలని సోషల్ రిసోర్స్ పర్సన్స్ రాజన్న, రవిందర్, సునిత తెలిపారు. భీమారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ సమావేశంలో ఎన్ఎస్ఏ పరీక్షలకు సంబంధించి విద్యార్థులను ఏవిధంగా తయారు చేయాలనే విషయంలో సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు అవగాహణ కల్పించారు. 3,6,9వ తరగతుల విద్యార్థులు జాతీయ సాధన సర్వే పరిక్షలు హాజరు కానుండగా ఇందుకు సంబంధించి సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు కూలంకశంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కాంప్లెక్స్ సమావేశంలో హాజీపూర్, నస్పూర్, మంచిర్యాల, భీమారం, జైపూర్ మండలాల పరిధి సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా వీరితో పాటు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్రమ్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ పరిష్కార వేదికకు 28 ఫిర్యాదులు



నవతెలంగాణ-జన్నారం

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన పరిష్కార వేదికకు 28 ఫిర్యాదులు వచ్చాయని వేదిక చైర్మన్ రామకృష్ణ తెలిపారు. బుధవారం జన్నారంలోని రైతు వేదికలో వినియోగదారుల సమస్య పరిష్కార వేదికను ఏర్పాటు చేసి వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ఫిర్యాదుల విభాగంలో మొత్తం 28 ఫిర్యాదులు అందాయని వారు తెలిపారు. వాటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మంచిర్యాల విద్యుత్ ఎస్ఈ శ్రావణ్ కుమార్, డీఈ కిషన్, విద్యుత్ అధికారులు ప్రశాంత్ కుమార్, కలీం అజయ్ కుమార్, కైసర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం

నవతెలంగాణ-ఉట్నూర్



కరెంట్ షాక్‌తో దస్తురబాద్ మండలానికి చెందిన నాగచైతన్య కాలు పూర్తిగా పోవడంతో చిద్రాల చారిటేబుల్ ట్రస్ట్ సహకారంతో కృత్రిమ కాలు అమర్చినందుకు ఖానాపూం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు జీవితాంతం రుణపడి ఉంటామని నాగచైతన్య తండ్రి మొగలి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత పేద ప్రజలకు నిరంతరం సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పేద కుటుంబం నుంచి వచ్చిన తనకు కష్టాలు, బాధలు తెలుసని, కష్టంలో ఉన్న ప్రతి పేదవాడికి అండగా ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం సభకు నాయకులు

నవతెలంగాణ-ముధోల్



బజార్‌తన్నూర్ మండలంలోని పిప్రి గ్రామంలో నిర్వహించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభకు నియోజకవర్గంలో ఆయా మండలాల నుంచి మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం బయలుదేరి వెళ్లారు. ఈ సభలో పాల్గొనేందుకు ముధోల్ మండల ఇన్‌చార్జి రావుల గంగారెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎంఏ లాతీప్, యూత్ అధ్యక్షులు రావుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు శరత్, లోకేశ్వరం మండల ఇన్‌చార్జి సుదర్శన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సుదీర్, నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు.

డైలీవైజ్ వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ డైలీ వైజ్ వర్కర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు కృష్ణమాచారి డిమాండ్ చేశారు. డైలీ వైజ్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్‌తో కలిసి డీటీడీఓ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందికి నెలవారిగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. వెంటనే వారి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు కుడిమెత షేకు, కనక తుకారాం, కుడిమెత సంతోష్ పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ఉండాలి

- క్రైమ్ మీటింగ్‌లో డీఎస్పీ గంగారెడ్డి

నవతెలంగాణ- ఖానాపూర్

సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో పోలీసులు మర్యాద పూర్వకంగా ఉండాలని, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించే విధంగా చూడాలని నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. బుధవారం ఖానాపూర్ పట్టణంలోని సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచకూడదన్నారు. పట్టణంలోని ఆయా వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో పోలీసులు గస్తీలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అనంతరం యుఐ, సీడీ ఫైళ్లను పరిశీలించారు. ఈ సమావేశంలో సీఐ సైదరావు, ఖానాపూర్, పెంబి, కడెం, దస్తురాబాద్ ఎస్ఐలు లింబాద్రి, రుక్మావర్ శంకర్ ఉన్నారు.

మెజిస్ట్రేట్‌ను కలిసిన డీఎస్పీ

ఇటీవల ట్రైనింగ్ పూర్తి చేసి ఖానాపూర్‌కు వచ్చిన మెజిస్ట్రేట్ జితిన్ కుమార్‌ను నిర్మల్ డిఎస్పీ గంగారెడ్డి, సీఐ సైదారావులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

వారపు సంత వేలం రేపటికి వాయిదా

నవ తెలంగాణ-లోకేశ్వరం

లోకేశ్వరం మండల కేంద్రంలో 2024-2025 సంవత్సరానికి గాను బుధవారం నిర్వహించే వారపు సంత వేలంపాట అనివార్య కారణాల వల్ల వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి గంధం వినయ్ సాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలని కోరారు.

మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతి గృహంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కొంతమంది విద్యార్థులు యువత గుట్కా, గంజాయి లాంటిది అమ్ముతున్నారన్నారు. వాటిని నివారించే బాధ్యత యువతపై ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చటారె భీంరావ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ప్రతి ఒక్కరు బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్(టీజీబీ) మేనేజర్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని అంకోలి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలన్నారు. బ్యాంక్ అకౌంట్ ఉన్నప్పుడే బ్యాంకు సేవలు వినియోగించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం(సీఎఫ్ఎల్) కౌన్సిలర్స్ కమలాకర్, సత్యనారాయణలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థిక ఖర్చులకు అనుగుణంగా బడ్జెట్ ప్రణాళిక రూపొందించుకొని డబ్బులు పొదుపు చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. బ్యాంక్ అకౌంట్లు లేని వారు జీరో అకౌంట్ అయినా తీసుకోవాలని సూచించారు. బీమా పథకాల గురించి తెలుసుకుంటు పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆకలితో అలమటిస్తున్నా పట్టించుకోరా..?

- మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్



కాగజ్‌నగర్‌లో భిక్షాటన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మున్సిపల్ కార్మికులు ఆకలితో అలమటిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సీఐటీయూ అనుబంధ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ మండిపడ్డారు. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు చేపడుతున్న సమ్మె బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. బుధవారం కార్మికులు పట్టణంలో భిక్షాటన చేపట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. దీనికి హాజరైన పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో 175 మంది కార్మికులు పని చేస్తున్నారని, వీరి జీతాల నుండి 2019 నుండి ఇప్పటి వరకు ఈఎస్ఐ, పీఎఫ్ పేరిట కోత విధిస్తున్నా ఆ డబ్బులను మాత్రం సంబంధిత ఖాతాలలో జమ చేయడం లేదన్నారు. నిత్యం మురుగుతో పోరాడే కార్మికులు తరచుగా అనారోగ్యం పాలవుతున్నా ఈఎస్ఐ వైద్యం అందక ప్రైయివేట్ ఆస్పత్రులలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. పైగా నెలల తరబడి వేతనాలు కూడా చెల్లించడం లేదన్నారు. సీఐటీయూ నాయకుడు ముంజం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం గతంలో ఎన్నోమార్లు సమ్మె చేపట్టామని, అయినా అధికారుల తీరులో మాత్రం మార్పు లేదని అన్నారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈఎస్ఐ, పీఎఫ్ వల్ల భవిష్యత్తులో కార్మికులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని, కాని కాగజ్‌నగర్ మున్సిపల్ అధికారుల తీరు వల్ల వారికి నష్టం చేకూరే ప్రమాదముందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఇ శంకర్, సంజీవ్, కార్మికులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు చేయూతనివ్వాలి

- జాతీయ చేనేత దినోత్సవం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

చేనేత కార్మికులకు చేయూతనిచ్చేలా ప్రతి ఒక్కరు కాటన్ దుస్తులనే వినియోగించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ అన్నారు. బుధవారం కొండలక్ష్మణ్ బాపూజీ చౌక్‌లో జాతీయ చేనేత దినోత్సవంతో పాటు కేంద్ర సాహిత్య అకాడమి గ్రహీత దివంతగ సామల సదాశివ మాస్టర్ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సామల సదాశివ మాస్టార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులను సత్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షురాలు మంచికట్ల ఆశమ్మ మాట్లాడుతూ చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేసేలా ప్రజలు సహకరించాలన్నారు. కాటన్ దుస్తులను ధరిస్తు కార్మికులకు అండగా నిలవాలన్నారు. అదే విధంగా సాహిత్యంలో అనేక అవార్డులో పొందిన సామల సదాశివ మాస్టార్ పేరున జిల్లా కేంద్రంలో ఆడిటోరియం ఏర్పాటు చేయడంతో పాటు జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కళాలు, కళాకారులను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు రాందాస్, విఠల్, దత్తు, అడెల్లు, శ్రీనివాస్, ఊశన్న ఉన్నారు.

మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గత సంవత్సరం ఖరీఫ్ రబీ, సీజన్‌లలో పండిన వరి ధాన్యాన్ని బియ్యంగా మార్చేందుకు మిల్లర్లకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ దాసరి వేణు అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్‌తో కలిసి జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ 2023-24 సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లలో సేకరించిన వడ్లను బియ్యంగా మార్చేందుకు రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని, ఈ క్రమంలో రైస్ మిల్లులకు కేటాయించిన లక్ష్యాల ప్రకారంగా బియ్యాన్ని సేకరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. 2024-25 సంవత్సరంలోని ఖరీఫ్ సీజన్‌లో వడ్లను సేకరించేందుకు ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వరి ధాన్యం సేకరణ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఫోర్స్‌మెంట్ డీటీలు శ్యామ్ లాల్, పోచన్న, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో నిఘా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సక్రియానాయక్ సూచించారు. జిల్లాలో దోపిడీలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. దుకాణాదారులు, పెట్రోలు బంక్ యజమానులు, మద్యం దుకాణాల వద్ద తప్పకుండా నిఘా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇదివరకే ఉన్న వాటి నిర్వహణను పట్టించుకోవాలన్నారు.

డిప్యూటి సీఎంను కలిసి శ్రీకాంత్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

బజార్‌హత్నూర్ మండలం పిప్రికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతు కండువాతో సన్మానించారు. పలు సమస్యలను ఆయనకు వివరించగా ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జిల్లాలో ప్రధాన సమస్యలపై ఇప్పటికే ప్రణాళికలు రచించడం జరిగిందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

బీజేపీలో చేరిన మాజీ ఉపసర్పంచ్

నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని హనుమాన్ తండా మాజీ ఉప సర్పంచ్ చవాన్ ప్రకాష్‌తో పాటు బోరింగ్ తండా లక్ష్మీపూర్ తండా గ్రామానికి చెందిన 30 మంది బుధవారం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల బీజేపీ కన్వీనర్ కర్నే విలాస్, నాయకులు బడి పోతన్న, సాధురామ్ రెడ్డి, తిరుమల చారి పాల్గొన్నారు.



పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-లోకేశ్వరం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని మండల ఎంపీడీఓ సోలమన్ రాజ్ సూచించారు. మండలంలో బుధవారం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినయ్ సాయి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా టీయూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టీయూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం 14వ ఆవిర్భావ వేడుకలను పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. బుధవారం పట్టణంలో ఓల్డ్ హౌజింగ్ బోర్డులో కాలనీలో గల సంఘ కార్యాలయం వద్ద ఈ వేడుకలు నిర్వహించారు. దీనికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బేర దేవన్న పాల్గొని జెండాను ఆవిష్కరించారు. సంఘానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లచ్చిరాం మాట్లాడుతూ విద్యాశాఖకు ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించడం మంచి పరిణామని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టడం, పారిశుద్ధ నిర్వహణకు నిధులు విడుదల చేయడం హర్షనీయని పేర్కొన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం, పీఆర్సీని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర సహా అధ్యక్షురాలు సుజాత, సంయుక్త కార్యదర్శి రామారావు, అడిట్ కమిటీ సభ్యులు గంద్రత్ నారాయణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, జలందర్ రెడ్డి పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం



నవతెలంగాణ-దహెగాం

తల్లి పాలే బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనసూర్య అన్నారు. బుధవారం మండలంలోని బీబ్రా గ్రామంలో గల అంగన్‌వాడీ సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు బిడ్డలకు డబ్బా పాలు తాగించడం వల్ల అనారోగ్యంతో పాటు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. తల్లిపాలలో ఇమ్యూనిటి పవర్ ఉంటుందని అన్నారు. అందుకే తల్లిపాలే తగ్గించాలని సూచించారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా అందే సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యురాలు జ్యోతి, హెల్త్ సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్ఎం జ్యోతి, పంచాయతీ కార్యదర్శి సుమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు ఈశ్వరి, రూప, ఆశ కార్యకర్త సంగీత, గర్భిణులు బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయానికి వెండి కిరీటం బహూకరణ



నవతెలంగాణ-సిర్పూర్(టి)

ఆసిఫాబాద్‌కు చెందిన అయ్యప్ప భక్తులు మండలంలోని అయ్యప్ప ఆలయానికి సుమారు 800 గ్రాములతో చేసిన వెండి కిరీటాన్ని ఆలయ వ్యవస్థాపకుడు దాస్‌కు అందజేశారు. సందర్భంగా ఆలయ అర్చకుడు అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆసిఫాబాద్ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్ మాట్లాడుతూ ఆసిఫాబాద్‌లోని 14 మంది అయ్యప్ప భక్తులు నూతనంగా నిర్మించిన ఆలయంలోని మూలవిరాట్‌కు వెండి కిరీటం బహుకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకట్ గౌడ్, కోశాధికారి చంద్రమోహన్, సభ్యులు వినాయక, శ్యాంసుందర్, బాపగౌడ్, మహేష్, శ్రీకర్, హరీష్ పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక సీమంతం

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని ఎల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో సీడీపీఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం సామూహిక సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంతం చేసి చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం తీసుకోవాలని, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

నూతన డీఐఈఓకు సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన కాగజ్‌నగర్ కళాశాల ప్రిన్సిపాల్ కళ్యాణిని జీజేఎల్ఏ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి నాయిని శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థుల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తానన్నారు. అంతకు ముందు జిల్లాలో డీఐఈఓగా పనిచేసి బదిలీపై మంచిర్యాల జిల్లాకు వెళుతున్న నైతం శంకర్‌ను కూడా సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ రాందాస్, కళాశాల లెక్చరర్ అస్మత్, జీజేఎల్ఏ అసోసియేషన్ సభ్యులు చంద్రయ్య, అమరేందర్, ప్రకాష్, ఖుతుబుద్దీన్, సంతోష్, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



మురళీగూడ గ్రామాన్ని పరిశీలించిన డీఎల్‌పీఓ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని మురళీగూడ గ్రామాన్ని డీఎల్‌పీఓ ఒమర్ హుస్సేన్, ఎంపీడీఓ అల్బర్ట్‌తో కలిసి బుధవారం సందర్శించారు. మురళిగూడ వెళ్లే ప్రధాన రహదారిని పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రధాన రహదారిని, గ్రామాన్ని పరిశీలించినట్లు డీఎల్‌పీఓ తెలిపారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. రహదారికి అటవీ శాఖ అనుమతులు కారణంగా రహదారులు వేయ లేకపోతున్నామని గ్రామస్తులతో అన్నారు. గ్రామస్తులు ఆయనతో వారు పడుతున్న కష్టాలను వివరించారు. ఆయనతో పాటు ఏపీఓ సతీష్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, చంద్రశేఖర్, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాంగ్ రూట్ నివారించేందుకు పోలీసుల పహారా

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రం నుండి హైవే రహదారిపైకి వెళ్లడానికి పాత చెక్ పోస్ట్ ముందు నుండి వెళుతున్న వాహనాలు హైవేపై రాంగ్ రూట్‌లో వెళ్తుండడంతో ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు దృష్టికి వచ్చింది. దీంతో సీఐ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులను పహారా ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంగ్ రూట్‌లో వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దాన్ని నివారించే ఉద్దేశంతో పహార కాస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దత్తు, కానిస్టేబుల్ సంతోష్ ఉన్నారు.

పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

- రాష్ట్ర మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీపాదరావు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మున్సిపాలిటీలో పారిశుద్ధ నిర్వహణ పకడ్బందీగా ఉండాలని రాష్ట్ర మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీపాదరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్‌లో మున్సిపల్ కమిషనర్ భుజంగరావు అధ్యక్షతన నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో విరివిగా మొక్కలు నాటాలన్నారు. అలాగే పారిశుద్ధ నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారి సంతోష్, రాజు, సిబ్బంది సారంగపాణి, ఆనందం, బ్రహ్మయ్య, వంశీ, ఉదయ్, బాబురావు, శంకర్ పాల్గొన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-బెజ్జూర్

చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులు కేటాయించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం డిప్యూటీ తహసీల్దార్ భీమ్లా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, నాయకులు జాడి దిగంబర్, తాళ్ల రామయ్య, లింగాల శంకరయ్య, రాకేష్, దీనికి శ్యాం సుందర్, నక్కరాజు, బిబ్బెర మొగిలి, జాడి లక్ష్మణ్ పాల్గొన్నారు.

నేడు హోమియోపతి వైద్య శిబిరం

నవతెలంగాణ-సిర్పూర్(టి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో జిరియాట్రిక్స్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సిర్పూర్(టి) ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో జిరియాట్రిక్స్ క్యాంపులో సాధారణ ఆరోగ్యతానికి రక్తపోటు, మధుమేహం, మోకాల నొప్పులతో పాటు కంటి, శ్వాసకోశ, జ్ఞానేంద్రియ, వినికిడి సంబంధిత మరియు మూత్ర సంబంధిత జబ్బులకు ప్రత్యేకంగా చికిత్స పూర్తిగా ఉచితంగా అందజేయడం జరుగుతుంది, మండలంలోని ప్రజలు ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో(బాలికలు) బుధవారం సైబర్ సెక్యూరిటీ షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ హాబీబ్ ఉల్లా మాట్లాడుతూ ప్రతినిత్యం సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, వివిధ పద్ధతుల్లో మోసాలకు పాలడుతున్నారని అన్నారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలని, తమకు ఎలాంటి సమస్య ఎదురైన షీ టీం ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాదవ్ గణేష్, షీ టీం సభ్యులు సుశీల, సైబర్ సెక్యూరిటీ ఇన్‌చార్జి రియాజ్, ప్రోగ్రాం అధికారి సురేష్ సింగ్, సుప్రియ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఖానాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామని ఆ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య అన్నారు. బుధవారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 7నెలలు కావస్తున్నా హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తోందని తెలిపారు. అన్నీ హామీలతో పాటు 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్‌తో నిర్వహించే ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల నాయకులు జక్కుల రాజన్న, పూసం లక్ష్మణ్, మంతు నాగోరావు, రాము, బాపురావు, లక్ష్మి, గంగామణి పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా చేపట్టనున్న కార్యక్రమాల్లో ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అన్నారు. ఈ నెల 9న ఉట్నూర్‌లోని కొమురం భీం కాంప్లెక్స్‌లో చేపట్టనున్న ఆదివాసీ దినోత్సవ కరపత్రాలను బుధవారం నాయకులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో మర్సకోల తిరుపతి, విశ్వంరావ్, పెందుర్తి ప్రభాకర్, ఆశన్న, కొమర రాజు, పరమేశ్వర్, వెంకటేష్, సెవ్వ జగదీష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల చైర్మన్‌గా కుర్సెంగా నగేష్

నవతెలంగాణ-నార్నూర్

కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ చైర్మన్‌గా కుర్సెంగా నగేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సెడ్మకి ఆనంద్‌రావ్ నియామకపత్రం అందజేశాడు. మండలంలో కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తానని నగేష్ పేర్కొన్నారు. ఆయన వెంట మండల పార్టీ నాయకులు మెస్రం మోతిరాం, ఈరాలే విఠల్, తొడసం సోంజి, మడావి రమేష్, ఆదివాసీ మహిళ అధ్యక్షురాలు కుమ్ర సింధు ఉన్నారు.

అంతర్‌రాష్ట్ర బైక్ దొంగల ముఠా అరెస్ట్

- రూ.25 లక్షల విలువగల 15 బైకులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీసీపీ భాస్కర్



వివరాలను తెలియజేస్తున్న డీసీపీ ఎడిగి భాస్కర్

నవతెలంగాణ-జన్నారం

అంతర్ రాష్ట్ర బైక్ దొంగల ముఠాను పట్టుకొని 15 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు మంచిర్యాల డీసీపీ ఎగిడి భాస్కర్ తెలిపారు. బుధవారం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని కలమడుగు బ్రిడ్జి వద్ద లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్ ఆధ్వర్యంలో ఎస్సై రాజవర్ధన్ వాహన తనిఖీలు చేస్తుండగా జగిత్యాల జిల్లా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ముట్టపల్లి పవన్, మెట్‌పెల్లి గ్రామానికి చెందిన బొడ్డు అరుణ్ నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలపై వస్తుండగా వారిని ఆపి విచారణ చేపట్టారు. అందులో ఒకటి జన్నారం మండల కేంద్రంలోని ఉడిపి హోటల్ ముందు పార్క్ చేసిన పల్సర్ 150 సీసీ, ఇంకొకటి ఆర్మూర్‌కి చెందిన పల్సర్ 200సిసిని చోరీ చేశారని తెలిపారు. వీరిద్దరిని పట్టుకొని విచారించడంతో హైదరాబాద్, నిజామాబాద్, ఆర్మూర్, జన్నారం ఇతర ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను చోరీ చేసి జన్నారం మండలం కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన కోట వినయ్, కామన్‌పల్లి గ్రామానికి చెందిన వేముల ప్రవీణ్‌లతో కలిసి ఇతర ప్రాంతాలలో వాహనాలను అమ్మినట్టు తెలిసిందన్నారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన 9, నిజామాబాద్‌కు చెందిన మూడు, ఆర్మూర్‌కు చెందిన 2, జన్నారంలో ఒకటి మొత్తం 15 వాహనాలను దొంగిలించారని తెలిపారు. పట్టుకున్న నలుగురు బైకు దొంగలను కోర్టులో హాజరు వచ్చి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడ్డ ఈ నలుగురు పార్కు చేసిన ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసి అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారన్నారు. సెకండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసే సమయంలో పత్రాలు సరిగ్గా ఉన్నావా లేవా అని పరిశీలించాలని, ఫారం 29 కింద ట్రాన్స్‌ఫార్ చేసుకోవాలని సూచించారు. అలాగే చోరీ చేసిన వాహనాలను ఎవరైనా కొనుగోలు చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్, జన్నారం ఎస్సై గుండేటి రాజవర్ధన్, హెడ్ కానిస్టేబుల్ తుకారం, ఎండి గౌస్, కానిస్టేబుల్ భాస్కర్, సురేష్, వెంకటేష్, రవీందర్‌లను అభినందించారు. ఈ సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, అదనపు ఎస్సై మృత్యుంజయ సర్కార్ పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలను పరిశీలిస్తున్న డీసీపీ

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఏఐటియూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్



ధర్నా చేస్తున్న ఆస్పత్రి సిబ్బంది

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిలో పని చేస్తున్న సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు ఇతర డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ ఆస్పత్రి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. మూడు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో కార్మికులు తమ కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, చిరంజీవి, మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ ఆసిఫాబాద్ అధ్యక్షుడు శ్రీశైలం, కార్యదర్శి మల్లేష్ కార్మికులు మురళి, నీల, మమత, హరీష్, గంగన్న, గుణవంతరవు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పోస్టల్ శాఖ ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ పోస్టల్ సూపరింటెండెంట్ దేవిరెడ్డి సిద్దార్థ అన్నారు. కాగజ్‌నగర్ పోస్టల్ సబ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్సూరెన్స్, చిన్న మొత్తాల పొదుపులో కాగజ్‌నగర్ సబ్ డివిజన్ ముందంజలో ఉందన్నారు. అతి తక్కువ ప్రీమియం రూ. 549తో రూ. 10 లక్షల ప్రమాద భీమా పాలసీ పొందవచ్చని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను సన్మానించారు. పోస్టల్ ఉద్యోగుల సమస్యలను సీనియర్ బ్రాంచ్ పోస్టు మాస్టర్ పుల్లూరి సంతోష్ పోస్టల్ సూపరింటెండెంట్ సిద్దార్థ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ ఆ సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంచిర్యాల ఐపీపీబీ మేనేజర్ వెంకటస్వామి, సాగర్, పోస్టు మాస్టర్ కృష్ణ, ఎంఓ గణేష్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న పోస్టల్ ఎస్పీ సిద్దార్థ

వెలిగిన లైట్లు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-ఆసిఫాబాద్



నవతెలంగాణలో బుధవారం వచ్చిన మండలంలోని మోతుగూడ గ్రామాల్లో అప్పపెల్లికి వెళ్లే రహదారిపై "వెలుగని వీధి దీపాలతో ప్రజల ఇబ్బందులు" కథనానికి అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించడంతో కొంతకాలంగా చీకటితో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్ పరిసర ప్రాంత ప్రజలకు శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రతీ మంగళవారం నిర్వహించే ఉచిత పరీక్షా శిబిరంలో ఆపరేషన్ల కోసం ఎంపికైన ఏడుగురిని బుధవారం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు. వారికి అవసరమైన రవాణా ఖర్చులతో పాటు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో కిమ్స్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సామల సదాశివ సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత డాక్టర్ సామల సదాశివ సాహితీ సేవలు చిరస్మరణీయమని తెలుగు సాహితీ సదస్సు అధ్యక్షులు పెండ్యాల కిషన్ శర్మ అన్నారు. సామల సదాశివ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిషన్ శర్మ మాట్లాడుతూ సాహిత్యం, సంగీతం, చిత్రలేఖనం బహురంగాలలో సామల సదాశివ అద్వితీయమైన కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సాహితీ సదస్సు సభ్యులు కటకం మధూకర్, మామిడాల తిరుపతయ్య, తౌటం శ్యాంసుందర్, రాజేందర్, బోయిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బెజ్జూర్

మండలంలోని ఏటిగూడ గ్రామానికి చెందిన మాడే అన్నాజీ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. దీంతో బీజేపీ నాయకులు బాదిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తొర్రెం జలపతి, నెల్లి మహేష్, ఇప్పకాయల శంకర్, సడమేక గుండయ్య, సడమేక వెంకటి, మల్లయ్య, సామల తిరుపతి ఉన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మె నోటీసు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆగస్టు 8 నుంచి 48 గంటల పాటు అత్యవసర సేవలు నిలిపివేసి నిరాహార దీక్ష చేయనున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ హెచ్చరించారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో పనిచేసే కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు కనీస వేతన విధానాన్ని అమలు చేయాలన్నారు. అలాగే కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించకుంటే 48 గంటల పాటు సమ్మె చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి పెరిక శ్రీకాంత్, సీఐటీయూ జిల్లా నాయకులు కృష్ణమాచారి పాల్గొన్నారు.

రూం టు రీడ్ పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలం ఆరెగూడ ఎంపీపీఎస్‌లో విద్యార్థులకు రూం టు రీడ్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్‌పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పర్శ చంద్రశేఖర్ మాట్లాడుతూ 1, 2 తరగతుల విద్యార్థులకు వికాసం అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు వికాసం-1, 2 పుస్తకాలు ఉపయోగపడతాయని అన్నారు. పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల విద్యార్థుల మేధాశక్తి పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి విజయలక్ష్మి సీహెచ్ రవి, డీజనగేష్, రూం టు రీడ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పద్మశ్రీ పాల్గొన్నారు

శుభకార్యాలకు బస్సు అద్దెలో 10శాతం రాయితీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వివాహ శుభకార్యాలకు, విహారయాత్రలకు ఆర్టీసీ బస్‌లను సద్వినియోగం చేసుకోవాలని వీటి కోసం బుక్ చేసుకునేవారికి అద్దెలో 10శాతం రాయితీ ఇవ్వనున్నట్లు డిపో మేనేజర్ విశ్వనాథ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రావణమాసం శుభముహూర్తలలో ఈనెల 5 నుండి వచ్చేనెల 3 వరకు బస్‌లను అద్దెకు తీసుకుంటే 10 శాతం రాయితీ ఉంటుందని, ఆర్టీసీ బస్‌లో ప్రయాణం సురక్షితమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు ఈ 9640963321, 9440464035 సంప్రదించాలని పేర్కొన్నారు.

విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ అన్నారు. బుధవారం స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా మూడవ రోజు పారిశుధ్యం, రోడ్లకు ఇరువైపులా వెలిసిన పిచ్చి మొక్కలను తొలగించారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో గుంతలు పడిన రోడ్డుపై మొరం వేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం పతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలను పట్టణంలో విస్తృతంగా చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు భరత్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ - లోకేశ్వరం

నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన18 నుంచి 59 సంవత్సరాలు వయస్సు గల వారు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఈఓ ఉమేశ్ తెలిపారు. బుధవారం మండలంలోని రాజురా గ్రామంలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఆగస్టు 5 వరకు ఉన్న గడువును అదనంగా రెండు రోజులు పొడగించిందని తెలిపారు. రైతులు రైతుబీమా దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్సుతో మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏఈఓలను సంప్రదించాలన్నారు.

9న గిరిజన మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సారంగాపూర్

ఈ నెల 9న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగే గిరిజన మహాసభను జయప్రదం చేయాలని సేవాలాల్ సేనా జిల్లా అధ్యక్షులు రాజేష్ పవర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సంబంధిత కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించే గిరిజన మహాసభకు మండలంలోని అన్ని జాతుల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, నానోబా, వికాస్, గణేష్, నారాయణ పటేల్, ఇందల్ పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

నవతెలంగాణ-జన్నారం



విద్యార్థి దశ నుండే విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని తహసీల్దార్ రాజామనోహర్‌రెడ్డి, లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్‌లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాలలో నిర్వహించిన ఇన్వెస్టిచర్ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం మండల కేంద్రంలోని స్లేట్ పాఠశాలలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు ఏనుగు సుభాష్‌రెడ్డి, విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్ రజితరెడ్డి, డీన్ పూజ, ప్రిన్సిపల్ శర్లిన్, స్లేట్ ఎక్సెన్స్ ప్రిన్సిపల్ మెర్లిన్, ఉపాధ్యాయులు కృష్ణ పాల్గొన్నారు.

కుళ్లిపోయిన మృతదేహం గుర్తింపు

నవతెలంగాణ-జైపూర్

మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో కుళ్లిపోయిన మృతదేహాన్ని గుర్తించారు. మృతున్ని భీమారం మండల ధర్మారం గ్రామానికి చెందిన మేడ అశోక్‌రెడ్డిగా గుర్తించారు. కుటుంబ సభ్యులు, బంధవులు తెలిపిన వివరాల ప్రకారం అశోక్‌రెడ్డి 15 రోజుల క్రితం అత్తవారింటికి వెళ్లొచ్చాడు. ఐదు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లి జైపూర్ సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. కొంత కాలంగా మృతుని భార్య జ్యోతి పుట్టింటిలో ఉంటున్నందున భార్య పిల్లలను చూడాలని చెప్పి ఇంటి నుండి బయలుదేరి వెళ్లి విగజజీవితా మారాడని బంధువులు పేర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న అదనపు ఎస్సై నాగరాజు సంఘటనా స్థలాన్ని సంధర్శించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

10న సీపీఐ కౌన్సిల్ సమావేశం



నవతెలంగాణ-మంచిర్యాల

ఈ నెల 10న నిర్వహించే సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడారు. కౌన్సిల్ సమావేశానికి జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కలవేని శంకర్ హాజరవుతారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26వ తేదీనాటికి 100 సంవత్సరంలోకి అడుగు పేడుతున్న సందర్భంగా పార్టీ ప్రజాసంఘాల శ్రేణులు, నాయకులు పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. రాబోయే స్దానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఖలిందర్ ఆలీ ఖాన్, పట్టణ కార్యదర్శి మేకల దాసు, ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగుల మల్లయ్య, సీపీఐ నస్పూర్ మండల కార్యదర్శి లింగం రవి, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి పౌల్, ఎఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నాయకులు దేవి పోచన్న, శంకరయ్య, మొగిలి లక్ష్మణ్, అఫ్రోజ్, చాడా మహేందర్ రెడ్డి, కొత్తపల్లి మహేష్ పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-నస్పూర్

ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామపంచాయతీలోని రాజేశ్వరరావుపల్లె గ్రామంలో మండల ప్రత్యేక అధికారి ఎస్.యాదయ్యతో కలిసి పర్యటించి స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత అవసరమని, వర్షాకాలంలో సీజనల్, అంటువ్యాధులు ప్రబలకుండా నిరోధించవచ్చని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో ప్రత్యేక చర్యలు చేపట్టడం ద్వారా అంతర్గత రహదారులు, మురుగు కాలువలతో పాటు నివాస ప్రాంతాల శుభ్రత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, దోమల వృద్ధిని అరికట్టేందుకు నీరు నిల్వ లేకుండా తొలగింపు చర్యలు, ఆయిలా బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ మల్లయ్య పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి నష్టం



నవతెలంగాణ-తాండూర్

ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి నష్టం కలుగుతుందని ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్లపై పడవేయరాదని ఎంపీడీఓ శ్రీనివాస్ కోరారు. తాండూర్ గ్రామ పంచాయతీలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి దివాకర్, అంగన్‌వాడీ టీచర్లు ఐకేపీ సిబ్బందితో కలిసి గ్రామంలోని వీధులలో పర్యటించారు. ప్లాస్టిక్ వాడకంతో జరిగే అనార్థాల గురించి దుకాణదారులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. స్థానిక ఎన్‌టీఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అంగన్‌వాడీ టీచర్ పావనికి పలు సూచనలు చేశారు. ఎంపీఓ అనిల్ మాదారం త్రీ పంచాయితీని సందర్శించి ప్రజలకు పారిశుధ్యపై అవగాహన కల్పించారు. ఆయనతో ఎంపీటీసీ సూరం రవీందర్ కార్యదర్శి సౌందర్య ఉన్నారు. అనంతరం అధికారులు గ్రామ పంచాయతీ సిబ్బందితో మురికి కాలువలలో పూడిక తీత మట్టి, పిచ్చి మొక్కలు తీయించారు.

కూచిపూడి నృత్య ప్రదర్శనలో న్యూలయోలా విద్యార్థులకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-జైపూర్

తెలంగాణ రాష్ట్ర బాషా, సాంస్కృతిక శాఖ వారి సహకారంతో గీతారాజ్ డ్యాన్స్ అకాడమి నిర్వహించిన కూచిపూడి రాష్ట్ర స్థాయి నృత్య ప్రదర్శనలో చెన్నూర్ పట్టణం న్యూ లయోలా ఇంగ్లీష్ మీడియం విద్యార్థినిలు ప్రథమ బహుమతి సాధించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలో పాఠశాలకు చెందిన 5వ క్లాస్ విద్యార్థినిలు అమోయా, కుడికాల సాన్విలు పాల్గొన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లలిత తెలిపారు. రాష్ట్ర స్థాయి కూచిపూడి నృత్య ప్రదర్శనలో రాణించి ప్రథమ బహుమతి పొందిన విద్యార్థినిలను ప్రిన్సిపాల్‌తో పాటు డ్యాన్స్ మాస్టర్ రాపర్తి రవళి అభినందించారు.



శిశువుకు గంటలోపు తల్లిపాలు పట్టించాలి

- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



నవతెలంగాణ-నస్పూర్

పుట్టినబిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా స్త్రీ, శిశ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని జాఫర్‌నగర్‌లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేయస్కరమని, ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లి పాల ఆవశ్యకతపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలో వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డీడబ్ల్యూఓ స్వరూపారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, సీడీపీఓ విజయలక్ష్మి, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్త రజిత, డీపీఏ శ్యామల పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టాలి

- బీసీ సంఘం నాయకుల అర్ధనగ్న ప్రదర్శన



నవతెలంగాణ-మంచిర్యాల

పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టం సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకుడు డిమాండ్ చేశారు. బుధవారం మంచిర్యాల ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో గత 40 సంవత్సరాలుగా చట్టసభలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ దేశ జనాభాలో 10 శాతం కూడా లేని అగ్రకులాలు రాష్ట్ర జనాభాలో అర శాతం ఉన్న వేలమలు, 4 శాతం ఉన్న రెడ్లు దేశాన్ని, రాష్ట్రాన్ని 76 సంవత్సరాలుగా పాలిస్తున్నరని, దేశ జనాభాలో 60 శాతం, రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు ఈ అగ్రకులం పాలకుల చేతుల్లో రాజ్యాధికారం అందని ద్రాక్షగా మారిందన్నారు. 9 రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపినప్పటికీ బీసీ బిల్లు ప్రవేశపెట్టడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్య వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీసీలను సంఘటితం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు శాఖపూరి భీమ్ సేన్, ఆరెందుల రాజేశం, వేముల కిరణ్, అంకం సతీష్, కీర్తి బిక్షపతి, కట్కూరి శ్రీనివాస్, గోలివాడ వంశీ, బోడేంకి కుమార్, బండ సతీష్, చంద్రగిరి చంద్రమౌళి, రామగిరి రాజన్న చారి, రాజు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి ఏరియాలో సులబ్ కాంప్లెక్స్‌లో పనిచేసే కార్మికుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం అన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఐఎఫ్‌టీయూ పట్టణ కార్యాలయంలో నేదూరి నర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణి ప్రాంతంలో సులబ్ కాంప్లెక్స్‌లలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపైన అనేకసార్లు సింగరేణి వ్యాప్తంగా జీఎంలకు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా సింగరేణి యాజమాన్యం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని విమర్శించారు. సులబ్‌లలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య సౌకర్యం కల్పించాలని అనేక పోరాటాలు చేసిన, సింగరేణి హెడ్ ఆఫీస్ ముట్టడించామని పేర్కొన్నారు. ఉద్యమాలు చేస్తుంటే ఏ ఒక్క రోజు కూడా సింగరేణి యాజమాన్యం సులబ్ కార్మికులకు, కార్మికుల కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించలేదని ఆరోపించారు. ఈ కార్మికులు నిత్యం సులబ్ కాంప్లెక్స్‌లను శుభ్రం చేయడం కోసం వాడే కెమికల్స్, ఫినాయిల్, యాసిడ్, బ్లీచింగ్ పౌడర్, వల్ల అనారోగ్యాల పాలై కళ్లు, గుండె, ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయన్నారు. ఈ రకంగా అనారోగ్యాలకు గురై అనేకమంది సులబ్ కార్మికులు చనిపోయారని, చనిపోయిన కార్మిక కుటుంబాలకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న సులబ్ కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సులబ్ వర్కర్స్ మంతెన లక్ష్మయ్య, రాజేందర్, రాములు, కనుకయ్య, సమ్మయ్య, రాజు, వెంకటేష్, శంకర్, లక్ష్మి, జ్యోతి, విజయ, దివ్య, సుగుణ పాల్గొన్నారు.

మండల్ కమిషన్ సిఫారసులు పూర్తిగా అమలు చేయాలి



నవతెలంగాణ-మంచిర్యాల

మండల్ కమీషన్ సిఫారసును సంపూర్ణంగా అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ జనాభా లెక్కలు సేకరించాలని బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బీసీ భవన్‌లో నిర్వహించిన మండల్ దివస్ వేడుకల్లో వారు పాల్గొని మాట్లాడారు. 1990వ సంవత్సరం ఆగస్టు 7న నాటి విశ్వనాథ్ సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తూ చారిత్రక నిర్ణయం తీసుకుందని ఈ దేశంలోని మెజార్టీ వర్గాల ఆత్మాభిమాన దినంగా మండల్ దివస్ నిలిచిపోనున్నదన్నారు. దేశ జనాభాలో మెజారిటీ వర్గంగా ఉన్న బీసీల జనాభా లెక్కలు తేలితేనే రిజర్వేషన్లు, ఇతర సంక్షేమ ఫలాలు సరిగ్గా అందుతాయని వారు పేర్కొన్నారు. విదేశీ పరిపాలనలో 1931లో చివరిసారి బీసీల లెక్కలు తీయగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ప్రభుత్వాలు బీసీల లెక్కల గురించి పట్టించుకోకపోవడం అన్యాయమని వారు పేర్కొన్నారు. బీసీ జనగణన కేంద్రమే చేపట్టాలని సుప్రీంకోర్టు సైతం తేల్చి చెప్పిందని గుర్తు చేశారు. మండల్ కమిషన్ సూచించిన మిగతా సిఫారసులను ఆలస్యం చేయకుండా అమలు చేయాలని పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాలోని బీసీ వర్గాల ప్రజలు ఐక్యంగా న్యాయమైన ఆకాంక్షల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, గాండ్ల తిలకేశ్వర సంఘం జిల్లా అధ్యక్షుడు బుద్ది చంద్రమౌళి, అర్కాల ఓదెలు, పద్మశాలి సంఘం నాయకుడు బండి రాజలింగు, వేముల మల్లేశం, ఆవిడపు గణేష్, అడిచర్ల రాజయ్య, బొద్దున రాజేశం, గుంటుక సోమన్న, అఖిల్ రాజేందర్ పాల్గొన్నారు.

ప్లాంట్ అభివృద్ధికి ఉద్యోగులు సహకరించాలి

- ఎస్టీపీపీ జీఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ రావు

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌లో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి తమ వంతుగా ప్లాంట్ అభివృద్ధికి సహకరించాలని ప్లాంట్ జీఎంగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్‌రావు కోరారు. జీఎంగా పదోన్నతి పొందిన ఆయన బుధవారం జైపూర్ ఎస్టీపీపీ బాధ్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్టీపీపీ అధికారులు, ఉద్యోగులు జీఎం రాజశేఖర్ రావుకు పుష్పగుచ్ఛం అందేజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆఫ్ (ఓఅండ్ఎం) జేఎన్ సింగ్, జీఎం(పీసీఎస్) శ్రీనివాసులు, ఏజీఎం సివిల్ ప్రసాద్, ఏజీఎం ఫైనాన్స్ సుధాకర్, ఏజీఎం ఎఫ్‌జీడీ రమణ, ఏజీఎం ఎఫ్‌జీడీ మదన్ మోహన్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సత్యనారాయణ, సీఎంఓఏఐ ప్రసిడెంట్ సుముద్రాల శ్రీనివాస్, ఎస్వోటు ఈడీ ప్రభాకర్, ఎస్వోటూ జీఎం వెంకటయ్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు.



విద్యుత్ ప్రమాదాలపై ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలి

- విద్యుత్ శాఖ ఏడీ రవి కుమార్



నవతెలంగాణ-జైపూర్

విద్యుత్ ప్రమాదాలు సంబవించరకుండా రైతులు ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ చెన్నూర్ సబ్ డివిజన్ ఏడీ రవి కుమార్ సూచించారు. ట్రాన్స్‌కో సీఎండీ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు పొలంబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ముదిగుంట గ్రామాన్ని సంధర్శించారు. పంటల సాగుకు సంబంధించి నాణ్యమైన విద్యుత్ సరఫరా పొందడం కోసం రైతులు విద్యుత్ సరఫరాపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యుత్ మోటర్ల కోసం అమర్చిన స్టార్ డబ్బాలు, విద్యుత్ వైర్లు, స్థంబాలు, తీగలు వర్షంతో తడిసిఉన్నప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. కరెంటు లైన్‌లో సమస్యలు ఏర్పడినా నాణ్యమైన సరఫరా లేకున్నా, సరఫరాలో అంతరాయం ఏర్పడిన సంధర్భంలో సంబంధిత స్థానిక అధికారులను సంప్రదించాలని సూచించారు. విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లు విధిగా బిగించుకున్నప్పుడే నాణ్యమైన విద్యుత్ సరఫరాను పొందగలరని తెలిపారు. ఈ కార్యమంలో క్వాలిటీ కంట్రోల్ మంచిర్యాల డివిజన్ మోహన్‌రెడ్డి, జైపూర్ సెక్షన్ ఏఈ మనోహర్, సబ్ ఇంజనీర్ రవీందర్, ఫోర్‌మెన్ కుమారస్వామి, లైన్ ఇన్స్‌పెక్టర్ శంకర్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న సివిల్ జడ్జికి వీడ్కోలు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జీ కోర్టులో ఇన్‌చార్జి జడ్జీగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సంపత్‌ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెగ్యులర్ జడ్జీ మహ్మద్ అసదుల్లా షరీఫ్, న్యాయవాదులు సన్మానించి వీడ్కోలు తెలిపారు. అనంతరం ఆయన చేసిన సేవలను న్యాయవాదులు కొనియాడారు. అదేవిదంగా ఇటీవల సామజిక సేవలో డాక్టరేట్ పొందిన న్యాయవాది రెడ్డిమల్ల ప్రకాశంను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా వైద్య అధికారి హరీష్ రాజ్

నవతెలంగాణ-మంచిర్యాల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధుల నుండి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య అధికారి హరీష్ రాజ్ అన్నారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మంచిర్యాలకు జిల్లా వైద్య అధికారిగా వచ్చిన అయన బుధవారం జిల్లా వైద్య అధికారి కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో తనకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. మేడికల్ ఆఫీసర్‌గా మొదటి ఉద్యోగం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చేశానని, అనంతరం వేరే జిల్లాలకు బదిలీపై వెళ్లి , ఎన్నో ప్రాంతాల్లో పని చేసి తిరిగి మంచిర్యాలకు రావడం సంతోషాన్నిచ్చిందన్నారు. వర్షాకాలం మొదలైందన్నారు. ప్రజలకు వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మండలాల్లో పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తామని పేర్కొన్నారు. డాక్టర్‌లు, సిబ్బందిని నియమిస్తామన్నారు. గ్రామ స్థాయిలో పని చేసే ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు ఇప్పటికే సీజనల్ వ్యాధుల నేపథ్యంలో గ్రామా ప్రజలకు సూచనలు అందిస్తున్నారని, మందుల కొరత ఎక్కడ లేకుండ రోగులకు కావాల్సిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో అధికారులు సీతారామ రాజ్, ప్రసాద్, అనిత, అనిల్, ఫయాజ్ ఖాన్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గట్టుమల్లన్న గుట్ట దొనకు పొంచి ఉన్న ప్రమాదం



నవతెలంగాణ-జైపూర్

పిలిచిన పలికే దేవునిగా సుప్రసిద్ధి చెందిన గట్టు మల్లన్న గుట్ట దొన (గుహ)కు ప్రమాదం పొంచివుందని భక్తులు పేర్కొంటున్నారు. శ్రావణ మాసంలో గట్టుమల్లన్నను దర్శించుకోవడం భక్తులు ఆనవాయితిగా పాటిస్తారు. ఈ క్రమంలో బుధవారం గట్టుమల్లన్న దర్శనార్థం తరలివెళ్లిన భక్తులు గుట్ట దొనపై భాగం నుంచి ఊట నీరు కారుతుండగా ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని భక్తులు భయాంధోళనకు గురవుతున్నారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో గుట్ట దొన పైభాగం నుండి ఊట నిరంతరం కారుతుండగా దొన కూలిపోయే అవకాశం లేకపోలేదని పేర్కొంటున్నారు. ఈ విషయమై ఎమ్మార్పీఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ సుందిళ్ల మాదిగ ఎండోమెంట్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి స్థానిక పరిస్థితిని వివరించారు. తెలంగాణాలో ప్రసిద్ధి చెందిన పురాతన ఆలయాల్లో ఒక్కటైన గట్టుమల్లన్న గుట్ట దొనకు ఎలాంటి ప్రమాదం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరగా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. శ్రావణ మాసం మొదలై మూడు రోజులవుతున్నా ఎండోమెంట్ అధికారులు ఆలయానికి రాకపోగా భక్తుల రాకపోకలకు వీలుగా రహదారి ఏర్పాట్లు చేయాల్సిన అవసరాన్ని గుర్తించాలని భక్తులు కోరుతున్నారు.

హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-తాండూర్

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ని నిలబెట్టుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాగిడి చిరంజీవి కోరారు. బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ అంజన్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దూడపాక భరత్ కుమార్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, మండల ఉపాధ్యక్షులు పుట్ట కుమార్, కోమండ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.